3-2P□g8exHMNWJQE.qxd OK:3-2P□g8exHMNWJQE.qxd 1/1/02 8:03 AM Page 1





## పోలీసులకు ఫిట్‌నెస్ ప్రామాణికం

### నెల్లూరు జిల్లా ఎస్‌పి అజిత వేజండ్ల

నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: పోలీస్ ఉద్యోగానికి ఫిట్‌నెస్ ప్రామాణికమని, విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను అధిగమించేందుకు క్రీడలు అత్యంత అవసరమని జిల్లా యస్.పి. అజిత వేజండ్ల అన్నారు. జిల్లా స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఎంతో విజయవంతంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడిందని ప్రశంసిస్తూ, నిర్వాహకులను అభినందించారు. నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం, ఫిట్‌నెస్ లభిస్తుందని తెలిపారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో గెలిచినవారికే కాదు, పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలేనని, ఇదే క్రీడా స్ఫూర్తి అని స్పష్టం చేశారు. గెలుపోటములు తాత్కాలికమని, ఆరోగ్యం, ఫిట్‌నెస్ శాశ్వతమని, ప్రతి పోలీస్ సిబ్బంది ఏదో ఒక క్రీడ లేదా వ్యాయామాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ముగింపు కార్యక్రమంలో జిల్లాలోని 5 పోలీస్ సబ్ డివిజన్లు, ఏఆర్, హోం గార్డ్స్, జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి పాల్గొన్న పోలీస్ క్రీడాకారుల మార్చ్ పాస్ట్‌ను జిల్లా యస్.పి. తిలకించి గౌరవ వందనం స్వీకరించారు.
ఈ స్పోర్ట్స్ మీట్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా ఏఆర్ పోలీస్ జట్టు, ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్ ఎన్. అంకయ్య, ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్ ఉమెన్ ఏఆర్ పీసీ రమణమ్మ విజయం సాధించారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమం, ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని యస్.పి. హామీనిచ్చారు. క్రీడల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది, కోచ్‌లు, కార్యక్రమానికి విచ్చేసిన పోలీస్ కుటుంబాలు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన విజేతలకు జిల్లా యస్‌పి చేతుల మీదుగా పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో భాగంగా క్యాంప్ ఫైర్ వెలిగించి ఘనంగా స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, ఏఎస్‌పి దీక్ష, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ఇతర అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### 'బాకీకి భూమి' పేరుతో ఉద్యోగులకు నివాస స్థలాలివ్వాలి

విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఉద్యోగులకు పేరుకుపోయిన రూ.వేల కోట్ల బకాయిల చెల్లింపునకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. లేని పక్షంలో ప్రత్యామ్నాయంగా "బాకీకి భూమి" పేరుతో నివాస స్థలాలు ఇవ్వాలి' అని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేఆర్ సూర్యనారాయణ, ఎం.రమేశ్‌కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యోగులు, పింఛన్‌దార్ల బకాయిలు చెల్లింపు, పీఆర్సీ, డీఏ, ఈఎల్ మంజూరు తదితర అంశాలపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌లకు వినతిపత్రాలు సమర్పించారు. ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు ఉద్యోగులు, పింఛన్‌దార్ల సమస్యలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛన్‌దార్లకు చెల్లించాల్సిన బకాయిలు రూ.35 వేల కోట్లు. నాలుగు విడతల డీఏ, సరెండర్ లీవ్‌లు, వేతన సవరణ తదితర ప్రయోజనాలకు మరిన్ని వేల కోట్లు చెల్లించాల్సి వస్తుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ చెల్లింపు ప్రభుత్వానికి అసాధ్యంగా మారింది. ప్రత్యామ్నాయ పరిష్కార మార్గంగా "బాకీకి భూమి" అనే ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పించాం. వేతన సవరణ కమిషన్‌ను వెంటనే నియమించాలి' అని కోరారు.

## రేషన్ కార్డుదారులకు గోధుమ పిండి

విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారుల కోసం కొత్త నిర్ణయం తీసుకుంది. రేషన్ దుకాణాల్లో ఇకపై బియ్యంతో పాటు గోధుమ పిండి కూడా అందిస్తోంది. ఫిబ్రవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో రూ.20కే గోధుమ పంపిణీ చేశారు. జిల్లా కేంద్రాల్లోని రేషన్ షాపుల్లో అందించగా.. త్వరలో డివిజన్, మండల స్థాయిలో కూడా పంపిణీ చేయనుంది. ప్రభుత్వ తాజా నిర్ణయం మేరకు రేషన్ కార్డు దారులకు కేజీ రూ.20కే అందించనున్నారు. ఇప్పటికే ప్రభుత్వం రేషన్ కార్డు లబ్దిదారులకు బియ్యంతో పాటు రాగులు, జొన్నలు, చక్కెర వంటి నిత్యా వసర సరుకులు అందిస్తోంది. ప్రతీ నెలా ఒక్కో లబ్దిదారుడికి కిలో చొప్పున గోధుమ పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం ఓపెన్ మార్కెట్‌లో గోధుమ పిండి దాదాపు రూ.60 నుంచి రూ.65 వరకు ఉంది. రేషన్ షాపుల ద్వారా రూ.20కే అందించనున్నారు. రేషన్ కార్డుదారులకు ప్యాకెట్ల ద్వారా ఈ పిండిని అందించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే గోధుమ పిండి ప్యాకెట్లను రేషన్ షాపులకు పౌరసరఫరాల శాఖ సరఫరా చేసింది. వీటిని డీలర్లు లబ్దిదారులకు నేటి నుంచి అందించనున్నారు. రేషన్‌సరుకుల జాబితాలో మరో నిత్యావసర వస్తువును చేర్చడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### చౌకధరల దుకాణాల కేటాయింపులో రాతపరీక్షతో సమానంగా ఇంటర్వ్యూకు మార్కులా?

- హైకోర్టు ధర్మాసనం విస్మయం
- సింగిల్ జడ్జి ఆదేశాలకు భిన్నంగా ఉందని వ్యాఖ్య
- మళ్లీ ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఆదేశం




విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: చౌకధరల దుకాణాల కేటాయింపులో రాతపరీక్షతో సమానంగా ఇంటర్వ్యూకు 50 మార్కులు నిర్ణయించడాన్ని తప్పుపడుతూ హైకోర్టు సింగిల్ జడ్జి అంతకుముందు ఇచ్చిన ఆదేశాలకు భిన్నంగా అధికారులు పాత పద్దతిలోనే ఎంపిక చేయడాన్ని హైకోర్టు ధర్మాసనం ఆక్షేపించింది. కోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా జరిగిన దుకాణాల కేటాయింపు ప్రక్రియ చట్టం ముందు నిలవదని, వాటిని సమర్థించలేమని స్పష్టంచేసింది. 2013 ఏప్రిల్ 4న హైకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంటర్వ్యూ మార్కులు నిర్ణయించి, మళ్లీ ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చింది. ఉమ్మడి విజయనగరం జిల్లా సాలూరు పట్టణంలోని రేషన్ దుకాణం-15 కేటాయింపునకు పార్వతీపురం ఆర్డీవో 2012లో నోటిఫికేషన్ ఇచ్చారు. రాత పరీక్షకు 50, ఇంటర్వ్యూకు 50 మార్కుల చొప్పున నిర్దేశించారు. ఈ డీలర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకున్న కోట నాగమణి అనే మహిళ రాత పరీక్షలో 50 మార్కులు పొందినప్పటికీ, ఇంటర్వ్యూలో ఎంపిక కాలేదు. దీనిపై ఆమె హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఎంపిక ప్రక్రియను సవాలు చేయడంతో పాటు ఇంటర్వ్యూకు 50 మార్కులుగా నిర్ణయించిన జీవోను ప్రశ్నించారు. దీన్ని విచారించిన సింగిల్ జడ్జి పిటిషనర్ ఇంటర్వ్యూకు హాజరై, ఎంపిక కాలేదని తెలిశాక హైకోర్టును ఆశ్రయించడాన్ని తప్పుపట్టారు. ఆమె వ్యాజ్యాన్ని కొట్టేస్తూ 2014 జూన్ 19న తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును సవాలచేస్తూ ఆమె అదే ఏడాది ధర్మాసనం ముందు అప్పీల్ వేశారు. దీనిపై ఇటీవల ధర్మాసనం విచారించింది. నాగమణి తరపు న్యాయవాది తడ్డి నాగేశ్వరరావు వాదించారు. 'ఇంటర్వ్యూకు 50 మార్కులు కేటాయించడాన్ని తప్పుపడుతూ హైకోర్టు సింగిల్ జడ్జి గతంలో స్పష్టమైన తీర్పు ఇచ్చారు. డీలర్ల నియామక పాలసీని సమీక్షించి ఇంటర్వ్యూ మార్కులు సముచితంగా ఉండేలా నిర్ణయించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. కానీ, ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు ఇవ్వలేదు. ధర్మాసనం స్పందిస్తూ, 'ఎంపిక ప్రక్రియలో నాగమణి పాల్గొని ఫెయిల్ అయ్యాక పిటిషన్ వేసినందున, సహజంగా అయితే మేం ఈ విషయంలో జోక్యం చేసుకోం. ఇంటర్వ్యూకు 50 మార్కులుగా పేర్కొంటూ 2011 లో ఇచ్చిన జీవో 4ను కొట్టేయడంతో పాటు కొత్తగా మార్గదర్శకాలు రూపొందించాలని సింగిల్ జడ్జి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, వాటికి భిన్నంగా అధికారులు వ్యవహరించి నందున జోక్యం చేసుకుంటున్నాం. సాలూరులోని రేషన్ షాపు-15కు తాజాగా ఎంపిక ప్రక్రియ చేపట్టండి అని అధికారులను ఆదేశించింది.

# 4.45గం.లపాటు కెసిఆర్ విచారణ

- ప్రభాకర్‌రావుకు ఎక్స్‌టెన్షన్ ఎలా ఇచ్చారు?
- ఏం ఆశించారు?
- వేలాది ఫోన్ల ట్యాపింగ్ మర్మమేమిటి?
- బెదరించి విరాళాలు సేకరించారా?
- సుప్రీం పెద్దాయన అంటే మీరేనా?
- ఆడియోలు, వీడియోల ఆధారాలతో కెసిఆర్‌ను ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు
- విచారణ అనంతరం సిట్ బాస్ సజ్జన్నార్‌తో భేటీ అయిన సిట్ బృందం



హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆదివారం నాడు సిట్ అ ధికారులు నాలుగున్నర గంటల పాటు విచారించారు. ఇదే కేసులో గడచిన పది రోజుల వ్యవధిలో పార్టీ ఎంఎల్‌సి నవీన్ రావు, అగ్రనేతలు హరీష్ రావు, కెటిఆర్‌తో పాటు మాజీ ఎంపి సంతోష్ రావులను సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించడం తెలిసిందే. వీరి విచారణ తరువాత బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను విచారించే వీలుందని వార్తలు రాగా వీటిని నిజం చేస్తూ గురువారం నాడు మొదటిసారిగా కెసిఆర్‌కు నోటీసు ఇచ్చి శుక్రవారం నా డు విచారణకు రావాలని కోరారు. ఈ నోటీసుకు కెసిఆర్ సమాధానం ఇస్తూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు రాలేనని మరోదఫా విచార ణకు వస్తానని తెలిపారు. దీనిపై సిట్ అధికారులు శనివారం మరోసారి నోటీసు ఇచ్చి ఆదివారం నాడు విచారణకు హైదరాబాద్‌కు రావాలని కోరారు. ఈ నోటీసుకు కెసిఆర్ సానుకూలంగా స్పందించి మధ్యాహ్నం 12 గంటలకే నందీనగర్‌లోని తన ఇంటికి వచ్చారు. విచారణ సందర్భంగా కెసిఆర్ ఇ ంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కెసిఆర్ ఇంట్లో రెండవ ఫ్లోర్‌లో ఈ విచారణ సాగింది. విచారణ సమయంలో కెటిఆర్, హరీష్ రావు సహా ఎవరినీ అనుమతించలేదు. న్యాయ సలహాదారు రామచంద్రరావు, సంతోష్ రావును మాత్రమే అనుమతించారు. కాగా కెసిఆర్ విచారణలో సిట్ అధికారులు ఆడియో, వీడియో సాక్ష్యాలు, ఆధారాలతో పక్కాగా ప్రశ్నించారని తెలిసింది. ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావుకు రెండుసార్లు ఎక్స్‌టెన్షన్ ఎందుకు ఇచ్చారు? ఇలా చేయడం నిబంధనలకు విరుద్ధం కాదా? ఏం ఆశించి దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు? దీంతో పాటు అప్ప ట్లో వేలాది ఫోన్‌ల ట్యాపింగ్ వెనుక వున్న మర్మమేమిటి? అనే కోణంలో కెసిఆర్‌ను విచారించినట్లు తెలిసింది. కెసిఆర్ విచారణకు సిట్ ఉప బాస్‌గా వున్న సిటీ ఎస్‌బి జాయింట్ పోలీసు కమిషనర్ విజయ్ కుమార్, సైబర్ క్రైం డిసిపి అరవింద్ బాబు, కుత్బుల్లాపూర్ డిసిపి రితిరాజ్, అదనపు ఎస్‌పి ఎ. శ్రీనివాసరావు, జుబ్లీహిల్స్ ఎసిపి వెంకటగిరిలు పాల్గొన్నారు. గతంలో విజయ్ కుమార్ పశ్చిమ మండల డిసిపిగా వున్న సమయంలోనే ఫోన్ ట్యాపింగ్ వెలుగు చూసింది. అప్పట్లో ఏర్పాటైన మొదటి సిట్‌లో ఆయన సభ్యుడుగా వున్నారు. కెసిఆర్‌ను మధ్యాహ్నం మూడు గంటల వేళ విచారణకు పిలిచి రాత్రి 10.30 గంటల వరకు ఆయనను విచారించారు. సంతోష్ రావు విచారణ తరువాత తదుపరి టార్గెట్ కెసిఆర్ వుంటారని అందరు అనుకోగా చివరకు కెసిఆర్ ఆదివారం నాడు విచారణకు హాజరయ్యారు. విచారణ మధ్యాహ్నం మూడు గంటలకు మొదలవగా ఆయన 12 గంటల కే తన ఇంటికి వచ్చారు. పోలీసులు కూడా అదే సమయంలో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాలను ట్రంకు పెట్టెలో వుంచి కెసి ఆర్ ఇంటికి తీసుకు వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటలకు మొదలైన కెసిఆర్ విచారణ రాత్రి ఏడు గంటల 45 నిమిషాల వరకు సాగింది. ప్రభాకర్ రావుపై అంత ప్రేమ చూపాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? ఆయనతో మీకు ఎంతకాలం నుంచి పరిచయం వుంది? మీ సామాజిక వర్గానికి చెందిన అధికారి అయినందున, మీ ప్రోద్బలం వల్లే ప్రభాకర్ రావుకు పదవీ విరమణ తరువాత కూడా రెండుసార్లు ఎక్స్‌టెన్షన్ లభించిందా? అని సిట్ అధికారులు కెసిఆర్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది. నిఘా విభాగంలో ఎంతో కీలకంగా వుండే ఎస్ఐబికి బాస్‌గా పదవీ విర మణ చేసిన అధికారిని కొనసాగించడం నిబంధనలకు విరుద్ధమని మీకు తెలుసా? ఒకవేళ తెలిస్తే? ఇలా ఎందుకు చేశారని కెసిఆర్‌ను సిట్ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ వల్లే మీ పార్టీకి వందల కోట్ల రూపాయల ఎలక్ట్రో రల్ బాండ్లు వచ్చాయా? కొందరు వ్యాపారులను బెదిరించి విరాళాలు సేకరించారా? అని సిట్ అడిగినట్లు సమాచారం. అప్పట్లో వెలుగు చూ సిన మొయినాబాద్ ఫాం హౌస్ ఎంఎల్ఎల కొనుగోలు ఆడియోలు మీకు ఎలా అందాయి? ఎవరు వీటిని అందించారు. ఇది కూడా ఫోన్ ట్యాపింగ్ వల్లే సాధ్యమయ్యిందా? అని కెసిఆర్‌ను సిట్ అధికారులు అడిగినట్లు సమాచారం. ఈ కేసులో అరెస్టయిన నలుగురు అధికారులతో పాటు నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు చెప్పినట్లుగా సుప్రీం పెద్దాయన అంటే మీరేనా? ఇంకా ఎవరైనా వున్నారా? అని సిట్ అధికారులు కెసిఆర్‌ను అడిగినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్‌లోకు సహకరించిన రాజకీయ నేతలు, మీడియా అధినేతలు, పోలీసు అధికారులు ఎవరు? అని కెసిఆర్‌ను సిట్ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. మీడియా అధినేత శ్రవణ్ రావుతో మీకు వున్న సంబంధాలు ఏమిటీ? ఫోన్ ట్యాపింగ్‌లో ఆ యన పాత్ర ఏమిటీ? ఎవరి ఫోన్లు ట్యాపింగ్ చేయాలనే దానిపై జాబితాను రోజువారీగా శ్రవణ్ రావు ఏ హోదాలో ఎస్ఐబి నాటి బాస్ ప్రభాకర్ రావుకు అందించారు? ఇందులో మీ పాత్ర ఎంత వరకు వుంది? అసలు ఫోన్ ట్యాపింగ్ అక్రమమని మీకు తెలుసా? ఈ నేరం రుజువైతే కఠిన శిక్షలు పడుతాయని విషయం మీకు తెలుసా? అని కెసిఆర్‌ను అడిగినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్‌లో అరెస్టయిన పోలీసు అధికారు లు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావుల వాంగ్మూలంతో పాటు పోలీసు కస్టడీలో ప్రభాకర్ రావు వెల్లడించిన అన్ని విషయా లను కెసిఆర్ ఎదుట వుంచిన సిట్ అధికారులు వాటికి సమాధానాలు రాబట్టారని తెలిసింది. దీంతో పాటు ఎంఎల్‌సి నవీన్ రావు, అగ్రనేతలు హరీష్ రావు, కెటిఆర్, మాజీ ఎంపి సంతోష్ రావులు ఇదే కేసులో వెల్లడించిన వివరాల ఆధారంగా సిట్ అధికారులు కెసిఆర్‌ను గుచ్చి గుచ్చి ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. కాగా సిట్ ప్రశ్నలకు చాలా వాటికి కెసిఆర్ సరైన సమాధానాలు చెప్పలేదని సమాచారం. కొన్నింటికి పొడిపొడిగా ముక్తసరి గా సమాధానాలు చెప్పారని తెలిసింది. మరికొన్నింటికి మౌనం వహించినట్లు తెలిసింది. విచారణ తరువాత కెసిఆర్ మీడియాతో మాట్లాడకుండా బ యటవున్న పార్టీ కార్యకర్తలకు అభివాదం చేశారు. ఆయన వెంట కెటిఆర్‌తో పాటు సబితా ఇంద్రారెడ్డి తదితరులున్నారు.
కాగా కెసిఆర్ విచారణ అ ంతా సిట్ అధికారులు వీడియో ద్వారా రికార్డింగ్ చేశారు. కాగా కెసిఆర్ విచారణ తరువాత సిట్ బృందంలోని సభ్యులు సిట్ బాస్ సజ్జన్నార్‌తో భే టీ అయ్యారు. కెసిఆర్ విచారణ జరిగిన తీరును వారు ఆయనకు వివరించారు.
విచారణలో వెలుగు చూసిన అంశాలను వారు సజ్జన్నార్‌కు వివరించారు. రెండు ట్రంకు పెట్టెలలో వున్న ఆధారాలు, సాక్ష్యాలను సిట్ బృందం సజ్జన్నార్‌కు చూపింది.

## ప్రభుత్వ స్థలం దర్జాగా కబ్జా



ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలం

### తహసీల్దార్ కార్యాలయానికి అమడదూరంలో ఈచోద్యం అయినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు

రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: అది రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. పైగా జాతీయ రహదారికి అనుకొని ఉన్న స్థలం. ఆస్థలంపై వైసిపీ నాయకుల కన్నుపడింది. ఆ స్థలాన్ని వారు దర్జాగా ఆక్రమించి ఆస్థలానికి రేకులతో ప్రహరీ చుట్టేశారు. ఇది ఏక్కడో మారుమూల గ్రామంలో చోటుచేసుకున్న వైనం కాదు. సాక్షాత్తు తహశీల్దార్ కార్యాలయానికి అమడదూరం లోనిదే ఈచోద్యం. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండల కేంద్రం జెఆర్‌పురం వెంకటేశ్వరకాలనీ వద్ద 16వ జాతీయ రహదారికి అనుకొని రణస్థలం గ్రామ రెవెన్యూలో సర్వేనెంబరు 4/3రులో జాతీయ రహదారికి చెందిన స్థలం కలదు. ఈ స్థలం రూ.1.25 కోట్లు విలువ చేస్తుంది. ఈ స్థలానికి అనుకొని ప్రజాప్రయోజనాల నిమిత్తం ఎన్‌డిఏ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ భవనాన్ని నిర్మిస్తుంది. ఆక్రమణదారులు విలువైన స్థలాన్ని దర్జాగా కబ్జా చేసి ఆస్థలానికి వారు రేకులతో రక్షణ ఏర్పాట్లు చేసుకున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. నిరుపేద ప్రభుత్వ స్థలంలో చిన్న పూరిపాక వేసుకుంటే నానా నిబంధనలు చెప్పిమరీ పూరిపాకను తొలగించే వరకు అధికారులు నిద్రపట్టరు. అటువంటిది కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలం కళ్లేదుటే కబ్జా అవుతున్నా రెవెన్యూ అధికారుల్లో చలనం లేకపోవడంలో అంతర్యమేమి టోనని గ్రామస్తులు విమర్శనలు చేస్తున్నారు.

**కబ్జా చేయడం వాస్తవమే: వై జగన్నాథం, వి.ఆర్.ఓ రణస్థలం**

సర్వేనెంబరు 4/3లో జాతీయ రహదారికి అనుకొని ఉన్న స్థలం కబ్జాకు గురైన విషయం వాస్తవమేనని స్థలంలో ఏర్పాటు చేసిన రేకుల ఫెన్సింగ్‌ను తొలగించాలని చెప్పినట్లు తెలిపారు.

**చర్యలు తీసుకుంటాం: ఎస్ కిరణ్‌కుమార్, తహసీల్దార్ రణస్థలం**

సర్వే నెంబరు 4/3లో ఆక్రమణ చేసిన స్థలం జాతీయ రహదారికి సంబంధించినదని ఆక్రమణ గురైన స్థలాన్ని రెవెన్యూ సిబ్బంది పరిశీలించారని అక్రమణదారులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## తిరుపతి ఐఐటిలో ఈ-సమ్మిట్

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: తిరుపతి ఐఐటిలో ఈ -సమ్మిట్‌ను ఆదివారం శ్రీకారం చుట్టారు. రెండురోజుల పాటు నిర్వహించే ఈ సమ్మిట్‌లో ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశ్రమ నాయకులను ఒక వేదికమీదకు చేర్చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫేసర్ కెఎన్ సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ అర్కిటెక్టింగ్ ఇంపాక్ట్ అనే లక్ష్యంతో జరిగిన ఈ సమ్మిట్ 26 ఉద్దేశ్యంతో నడిచే వ్యవస్థాపకతను ప్రోత్సహించడం పాల్గొనే వారికి ఆవిష్కరణ, స్టార్టప్ అమలు బాధ్యతాయుతమైన వ్యాపార నిర్మాణంపై ఆచరణాత్మక అంతర్దృష్టులను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సమావేశం ఔత్సాహిక వ్యవస్థాపకులకు అనుభవజ్ఞులైన వ్యవస్థాపకులకు మార్గదర్శకులతో నిమగ్నమవ్వటానికి వాస్తవ ప్రపంచ వ్యవస్థాపక సవాళ్ళను అన్వేషించటానికి ఒక శక్తి వంతమైన వేదికను తిరుపతి ఐఐటి ఏర్పాట్లు చేయటం తనకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ సమ్మిట్ హ్యాకథాన్ మార్కెట్ అంతర గుర్తింపు, బ్రాండింగ్ వ్యాపార వ్యూహం వ్యవస్థాపక నిర్ణయం తీసుకోవటంపై దృష్టి సారించే వరుస వర్క్‌షాప్‌లతో ప్రారంభమైందన్నారు. సమయ పరిమితులలో వాస్తవ ప్రపంచ సమస్యలకు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయమని హ్యాకథాన్ పాల్గొనేవారిని ప్రోత్సహించిందన్నారు. ఈ సమావేశంలో ఈ సెల్ ఫ్యాకల్టీ సలహాదారు డాక్టర్ విష్ణు, సి.రాజన్, క్లబ్ హెడ్ అల్లు సాయికౌశిక్ పాల్గొని దిశానిర్దేశం చేసారు.

## పెనుశిల లక్ష్మీనృసింహ స్వామికి పూష్పయాగం

పెంచలకోన (నెల్లూరు), ఫిబ్రవరి 1 ప్రభాత వార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా పలు రకాలైన పుష్పాలతో పుష్పయాగం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామి వారికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార వంటి పంచామృతాలతో పాటు పలు రకాలైన పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం (అభిషేకం) నిర్వహించారు. స్వామి వారి యాగశాలలో పలు రకాల హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ రకాలైన పుష్పాలతో, తులసీ దళాలతో పుష్పయాగం నిర్వహించారు. రాత్రి స్వామి వారిని ఆది లక్ష్మీ, చెంచులక్ష్మి వారితో కలసి తిరుచ్చిపై వుంచి కోనలో తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ సూపరింటెండెంట్ పొలవల్లి లక్ష్మీ నారాయణ, ఏఇ వినోద్, సిబ్బంది పులగల నరసింహ, వెంకటసుబ్బయ్య, పెంచల స్వామి, కొండల రావు, హరీష్, తదితరులు పర్యవేక్షించారు.



### ఎపి అమరావతి రెవెన్యూ జెఎసి చైర్మన్‌గా భూపతిరాజు

విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జెఏసి చైర్మన్‌గా భూపతిరాజు రవీంద్రరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో భూపతిరాజు ప్రసంగిస్తూ రెవెన్యూలో పనిచేస్తున్న అటెండర్ నుండి, విఆర్ఏ, విఆర్ఓ, తహసీల్దార్‌ల వరకు అందరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వర్క్ టు రూల్ అమలు చేయాలని జెఏసి తీర్మానం చేసింది. జెఏసి సెక్రటరీ జనరల్‌గా బి మధుబాబు, కన్వీనర్‌గా బి సుగుణ, కోచైర్మన్ ఎన్ పెద్దయ్య, ట్రెజరర్ చంద్రమౌళి, ఆర్గనైజర్ సెక్రటరీ ఎస్ రాజశేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ ఆర్ శ్రీనివాస్, తదితరులను ఎన్నుకున్నారు.

### బైక్‌ను ఢీకొన్న బస్సు: ఒకరి మృతి



కలిగిరి,(నెల్లూరు), ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కలిగిరి, కావలి రహదారిలో ఆదివారం ఉదయం ఎదురుగా వస్తున్న మోపెడ్‌ను కావేరి బస్సు ఢీకొనడంతో మోపెడ్‌లో ప్రయాణిస్తున్న ఒకరు మృతి చెందగా మరొకరు గాయాలపాలై ఆసుపత్రి పాలైనారు. కలిగిరి పోలీసులు తెలిపిన వివరాల మేరకు హైదరాబాదు నుండి కావేరి ట్రావెల్స్ బస్సు కలిగిరి సమీపానికి చేరగానే చేజర్ల మండలం నుండి కావలి వైపు వెల్తున్న మోపెడ్ వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో మోపెడ్‌పై ప్రయాణిస్తున్న చేజర్ల మండలం, పిల్లేరుకు చెందిన తమ్మినేని శంకరయ్య(66), అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి గాయాలపాలైనాడు. గాయాలపాలైన వ్యక్తిని పోలీసులు 108 ద్వారా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌ను అదుపులోనికి తీసుకొని కేసు నమెదు చేసినట్లు కలిగిరి ఎస్ఐ ఉమాశంకర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## పులి దాడిలో మూడు పశువుల మృతి

సీతానగరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని తొర్రేడు గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున పులి దాడి చేయడంతో మూడు పశువులు (ఒక దూడ సహా) మృతి చెందాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షి ంచారు. మృతి చెందిన దూడను అరటి తోటలో తినివేసినట్లు అధికారులు గుర్తించారు. పులి కదలికలను గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఘటనా స్థలాన్ని చేరుకొని రైతు ముగ్గల సత్తిరాజును పరామర్శించారు. ప్రభుత్వం నుంచి తగిన సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. పులి సంచారంతో పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు తెలిపారు. రాత్రి సమయాల్లో పొలాలకు ఒంటరిగా వెళ్లకూడదని సూచించారు. కాగా శనివారం సీతానగరం మండలంలోని చినకొండెపూడి - పెదకొండేపూడి పంట పొలాల మధ్య పులి సంచారం కలకలం సృష్టించింది. తొర్రేడు ఘటనతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



### అక్రమ రేషన్ బియ్యం లారీ స్వాధీనం

వెంకటాచలం (నెల్లూరు), ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: నెల్లూరు యూనిట్‌కు చెందిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, ఎన్‌హెచ్16, వెంకటాచలం టోల్ గేట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నై నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న లారీని అడ్డగించి తనిఖీ చేయగా, తమిళనాడు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) కింద పంపిణీ చేసే బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. లారీలో జ్యూట్ గన్నీ సంచులు, ప్లాస్టిక్ సంచుల్లో ప్యాక్ చేసిన బియ్యం ఉన్నాయి. మొత్తం 712 సంచులు, బరువు 349.65 క్వింటాళ్లు, విలువ రూ.8,74,125/ గల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ. 10,00,000/ విలువ గల లారీని కూడా జప్తు చేశారు. ఈ ఘటనపై హరినాధ రెడ్డి, శంకర్, లారీ యజమాని షేక్ ముజహార్, డ్రైవరు యరగర్ల శివ ప్రసాద్‌లపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## సద్యోముక్తితో భక్తులు పునీతం

### త్రిశూల స్నానంతో స్వర్ణముఖి కళకళ



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1 ప్రభాత వార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో మాఘ మాస పౌర్ణమి సందర్బంగా సద్యోముక్తి వ్రతం ఆచరించటం ఆన వాయితి. ఆదివారం త్రిశూలస్నానంతో ఈ హడావిడి చోటుచేసుకుంది. ఉత్సవర్ల విగ్రహాలైన సోమాస్కంద మూర్తి, జ్ఞానప్రసూనాంబదేవి, వళ్ళి సుబ్రమణ ్యం స్వామి, వినాయ కుడు, భక్తకన్నప్ప, చండీకేశ్వరుల విగ్రహాల్ని అలంకార మండపంలో అలంకార గురుకుల్ రాజేష్ చక్కగా ముస్తాబు చేసి బోయిలు మోసుకొస్తుండగా ఆలయాధికారులు, సిబ్బంది మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో సన్నిధివీధి గుండా జలవినాయకుని ఆలయం నుంచి సువర్ణముఖి నదిలోకి తీసుకొచ్చారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సంకల్పంతో పంచమూర్తులకు పూజలు అభిషేకాలు, హోమాలు ప్రారంభించారు. ఆలయ వేద పండితులు సద్యోముక్తి ఉత్సవానికి సంబంధించి స్థలపురాణంలోని కథను చదివి భక్తులకు వినిపించి పరవశింపజేశారు. తరువాత త్రిశూలాన్ని నదీ స్నానానికి తీసుకెళ్ళారు, త్రిశూలాన్ని వెంట వేదపండితులు మంత్రాల్ని ఘోషిస్తూ నదిలో స్నానమాచరింపజేశారు. మహాశివరాత్రికి ముందు వచ్చే త్రిశూల స్నానంకు చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఇఒ బాపిరెడ్డి, డిఎస్పీ నరసింహారావు, సిఐ ప్రకాష్‌కుమార్, డిప్యూటి ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒ మోహన్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, ఇన్స్పెక్టర్స్ సుదర్శనం, వెంకటస్వామి, వేదపండితులు అర్ధగిరి, శ్రీనివాస శర్మ, ఆలయ అర్చకులు స్వామినాధన్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.

# 'హలో ఇండియా... ఇది ఒక వేక్-అప్ కాల్'

### వైఎస్ జగన్ సంచలన పోస్ట్



విజయవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తప్రతినిధి: "హలో ఇండియా.. ఇది ఒక వేక్-అప్ కాల్" అంటూ మాజీ సిఎం వైఎస్ జగన్ ఆసక్తికర పోస్ట్ చేశారు. విశాఖపట్నంలో చంద్రబాబు, ఆయన కుటుంబం దాదాపు ఐదు వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను దోచుకుంటోందని రిషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూములను అధికార దుర్వినియోగం చేసి బహిరంగంగానే కబ్జా చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను బుల్డోజ్ చేసి రూ.5,000 కోట్ల విలువైన ఆస్తిని తన కుటుంబ సభ్యులకు కానుకగా ఇచ్చారని చెబుతూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. "విశాఖపట్నంలో చంద్రబాబు, ఆయన కుటుంబం దాదాపు ఐదు వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను దోచుకుంటోంది. రుషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూములను అధికార దుర్వినియోగం చేసి బహిరంగంగానే కబ్జా చేస్తోంది. సిఎం చంద్రబాబు, ఈ అమూల్యమైన భూమిని తన సొంత కుటుంబ సభ్యుడైన విశాఖ ఎంపీ భరత్‌కు అప్పగిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో తిరిగి స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేసిన భూములను ఇప్పుడు మళ్లీ చంద్రబాబు తన కుటుంబానికి ఉచిత బహుమతిగా ఇస్తున్నారు. ఈ విలువైన భూములను తన తోడల్లుడికి కట్టెబట్టడం ద్వారా లోకేష్ పాత్ర చంద్రబాబు కుటుంబ కుట్రను బయట పెడుతోంది. లోకేష్‌కు ఎలాంటి అధికార పరిధి లేకపోయిన, విద్యాశాఖ నుంచి ఒక మెమో జారీచేసి ఈ భూములను తమ బంధువులకు కేటాయించేలా చేశారు. ఆ తర్వాత చంద్రబాబు ఒత్తిళ్లు, బెదిరింపులతో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ బలవంతం చేసి ఏకపక్షంగా ఆమోదించుకున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు వైసిపి కార్పొరేటర్లు ధైర్యంగా నిలబడితే, వారిపై భౌతిక దాడులు చేసి బలవంతంగా బయటకు తోసేశారు. ఈ దాడుల్లో పలువురు వైసిపి కార్పొరేటర్లు గాయపడగా, పోలీసులు పట్టించుకోకుండా మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించారు. ఈ భూదోపిడీని అమలు చేయడానికి చంద్రబాబు, బిసి యాదవ వర్గానికి చెందిన వైసిపి మహిళా మేయర్‌ను తొలగించారు. కార్పొరేటర్లను కొనుగోలు చేయడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియను బుల్డోజ్ చేసి రూ.5,000 కోట్ల విలువైన ఆస్తిని తన కుటుంబ సభ్యులకు కానుకగా ఇచ్చారు. చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ ప్రభుత్వ ఆస్తులు మాయమవుతాయి. వారి కుటుంబ ఆస్తులు పెరుగుతాయి. ఇది యాదృచ్ఛికం కాదు, ఒక పరిపాటిగా జరిగిపోతోంది. చంద్రబాబు, నారా లోకేష్‌లో తమ పాలనను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారు" అని మాజీ సిఎం వైఎస్ జగన్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

ong-12_ong-12.qxd 2/2/2026 12:46 AM Page 1



## సీఎం ఇలాకాలో ఆర్కు భాగసామ్య కార్యక్రమాలు ప్రశంసించిన చంద్రబాబు

**చోడవరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తి చొరవతో టీవీఎస్ కంపెనీ ఆర్థిక సహాయం తో చోడవరం ఆర్కో స్వచ్ఛంద సంస్థ సీఎం నియోజకవర్గం కుప్పంలో పి4పోర్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బంగారు కుటుంబాలు దత్తత కార్యక్రమం లో భాగంగా కుప్పం లో బంగారు కుటుంబాల సభ్యులు బంగారు మిత్ర ల తొను ముఖ్యంగా అదానీ, టివిస్ మెగా ఇంజనీరింగ్ దాతలు ఆర్కో ఏపీ మాస్ స్వచ్ఛంద సంస్థల ప్రతిథులను ఉద్దేశించి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విద్య,ఆరోగ్యం,స్కిల్ డెవలప్మెంట్ అనుసంధానం,ఉపాధి,ఆర్థిక సుస్థిరత,వనరులు వినియోగం రాష్ట్ర వ్యాప్త కార్యక్రమం చేసే విధంగా అమలుచేయడం లాంటి ముఖ్య విషయాలు ముఖ్య మంత్రి తన ప్రసంగం లో వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్కో భాగస్వామ్యం అదృష్టం,అవకాశం గానే కాదు ఒక సవాల్ గా స్వీకరించి పనిచేస్తాదని ఆర్కో ఈడి డిఎస్ ప్రసాద్ చెప్పారు. సందర్భంగా ఆయనను ముఖ్యమంత్రి అభినందించారు .

## అంబటి రాంబాబుపై కేసు నమోదు చేయాలి
## నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్లో టీడీపీ శ్రేణుల ఫిర్యాదు

**నర్సీపట్నం,ఫిబ్రవరి 01,ప్రభాతవా ర్త**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లిని ఉద్దేశించి వైసిపి నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై నర్సీపట్నం నియోజకవర్గ టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం నర్సీపట్నం మున్సిపాలిటీలోని టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో ర్యాలీగా వెళ్లి టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐ గపూర్ కు ఫిర్యాదు చేశారు. అంబటి రాంబాబుపై తక్షణమే కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ మహిళలను గౌరవించే సంస్కృతి వైసిపికి లేదని విమర్శించారు. సాక్షాత్తు ఆ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సొంత తల్లిని, చెల్లిని గౌరవించలేదని, ఇక ఆ పార్టీ నాయకులు మహిళలకు ఏం గౌరవం ఇస్తారని ప్రశ్నించారు. గతంలో జగన్ భార్య భారతి రెడ్డిపై సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే తక్షణమే కేసులు పెట్టి అరెస్టులు చేశారని, కానీ ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి తల్లిని కించపరుస్తూ మాట్లాడుతుంటే వైసిపి నేతలు సిగ్గులేకుండా సమర్ధించుకుంటున్నారని మండిపడ్డారు. పురాణాల కాలం నుంచి చూసినా మహిళలను కించపరిచిన వారెవరూ బాగుపడిన దాఖలాలు లేవని, వైసిపి పతనం ప్రారంభమైందని హెచ్చరించారు. టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చంద్రబాబుపై అంబటి రాంబాబు నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. వైసిపి ఘోర ఓటమితో ఆ పార్టీ నాయకులు ఫ్రస్టేషన్లో ఉన్నారని, అందుకే సైకోల్లా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. అంబటి రాంబాబు ఒక ఆంబోతులా ఇష్టానుసారం మాట్లాడుతున్నారని, ఇలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో మరొకరు ఇలా మాట్లాడటానికి భయపడతారన్నారు. అంబటి వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజానీకం మొత్తం ఖండిస్తోందని తెలిపారు. మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు ఉండాలి కానీ, వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులపై నిందలు వేయడం ఆరోగ్యకరమైన రాజకీయం కాదని హితవు పలికారు. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న ముఖ్యమంత్రి తల్లిని దూషించడం సమాజానికి తప్పుడు సంకేతాలు ఇస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివఅద్ధి గురించి ఆలోచించాలే తప్ప, ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజల్లో ఉద్రిక్తతలు రెచ్చగొట్టవద్దని వైసిపి నేతలకు సూచించారు. అంబటి రాంబాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను కోరారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో అంబటి రాంబాబు డౌన్ డౌన్ అంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేశాయి. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, ఇన్చార్జ్లు, టీడీపీ ముఖ్య నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెట్టుపల్లిలో ఘనంగా శ్రీ పైడితల్లి అమ్మవారి పండు గ

**నర్సీపట్నం,ఫిబ్రవరి 01,ప్రభాతవా ర్త**

నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో శ్రీపైడితల్లి అమ్మవారి పండుగ గ్రామ ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని గుడి ప్రాంగణంలో మోపాడ సత్యప్రసాద్ దంపతుల సౌజన్యంతో మహా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భరతనాట్యం కళాకారులను సన్మానించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ చెట్టుపల్లి గ్రామంలో పైడితల్లి అమ్మవారి పండుగ సమయంలో అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు ఊడి చక్రవర్తి మాట్లాడుతూ మా పూర్వీకుల కాలం నుండి పైడితల్లి అమ్మవారిని ప్రతి పనిలోనూ ముందుగా అమ్మవారి ఆశీస్సులతోనే పని ప్రారంభిస్తామని, మరీ ముఖ్యంగా మాకు సహకరించిన కమిటీ సభ్యులకు ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ వారికి ఇక్కడకు విచ్చేసిన జనసేన నాయకులకు పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరి ప్రార్థిస్తున్నాసన్నారు. ఈ కార్యక్రమంలో మోపాడ సత్యప్రసాద్ దంపతులు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగ వెంకట కృష్ణారావు, జనసేన జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, యర్రంశెట్టి పాపారావు, వైస్ ఎంపీపీ రత్నం, మోపాడ మురళీ, మోపాడ ప్రసాద్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చదవడం మాకిష్టం కార్యక్రమం

**నర్సీపట్నం,ఫిబ్రవరి 01,ప్రభాతవా ర్త**

నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పీ.దమయంతి ఆధ్వర్యంలో చదవడం మాకు ఇష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పిల్లలను విశేషంగా ఆకట్టుకుంటుంది. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పీ.ప్రభాకర్ కార్యక్రమానికి వచ్చిన పిల్లలకు స్నేహం ఉంటే ఏ ప్రమాదమైనా చిన్నదే అనే కథను పిల్లలకు వివరించి చెప్పారు. అనంతరం గ్రంథాలయాధికారి దమయంతి తెలుగు కథలు చదివించారు. తెలుగు ఇంకా చక్కగా చదవాలని చెప్పారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మాజీ క్రికెట్ క్రీడాకారుడు, కోచ్ అధికారిక అంపైరింగ్, స్కోరింగ్ చేస్తున్న వ్యక్తి భద్రయ్య గ్రంథాలయాన్ని సందర్శించారు. పిల్లలకు క్రికెట్ కోసం పూర్తిగా వివరించి, పిల్లలకు ఉన్న డౌట్స్ వివరించారు. ఏదైనా క్రమశిక్షణతో చేస్తే తప్పక విజయం సాధించవచ్చునని చెప్పారు. ఈ సందర్భంగా పిల్లలు చాలా విషయాలు తెలుసుకున్నారు. అవకాశం ఉంటే మరోకసారి రావాలని పిల్లలు బుద్రయ్యను కోరారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పిల్లలకు బిస్కెట్స్ పంచారు.

## రాంబిల్లిలో అంగరంగ వైభవంగా మాఘ పౌర్ణమి జాతర

**(రాంబిల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త)**

రాంబిల్లి మండలం వెంకయ్య పాలెం, వాడపాలెం గ్రామాలలో ఉన్న సముద్ర తీరం భక్తులతో కిటకిటలాడింది, మాఘ పౌర్ణమి పురస్కరించుకొని సముద్ర స్థానాలు చేసిన భక్తులు తీరాల్లో ఉన్న గంగాదేవి అమ్మవారు, శివపార్వతుల వారు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు, ట్రాఫిక్కుకు అంతరాయం లేకుండా స్థానిక సీఐ సీహెచ్. నర్సింగరావు సిబ్బందితో పర్యవేక్షించారు, పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్, పూడిమడక మెరైన్ సిఐ సిహెచ్. సింహాద్రి నాయుడు సముద్రతీరంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు, భక్తులు సముద్ర స్నానాలు తనువు తీరా ఆచరించారు, తీరానికి వెళ్లే మార్గంలో వాహనాల రద్దీ పెరగడంతో గోవిందపాలెం మార్గంలో కొన్ని వాహనాలను మళ్ళించారు, పుణ్యస్నానాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు, సుమారు 30 నుంచి 40 వేల మంది వరకు పుణ్యస్నానాలు చేశారని అంచనా, తీరంలో వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేశారు, వెంకయ్యపాలెం మైలపల్లి కాశయ్య కుటుంబ సభ్యులు పులిహోర పంపిణీ, వాడపాలెం యువకులు మజ్జిగ పంపిణీ వేల మందికి అందించారు, అలల తాకిడి పెద్దగా లేకపోవడంతో మహిళలు మరియు వృద్ధులు ప్రశాంతంగా పుణ్యస్నానాలు ఆచరించారు.

## మంత్రి సహాయనిధి చెక్కు పంపిణి స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**గొలుగొండ ఫిబ్రవరి 1, ప్రభాతవా ర్త**



ఆరోగ్యమే పరమే అవధిగా ముఖ్యమంత్రి సహాయ నిధి తోడ్పాటు అందిస్తుందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గొలుగొండ మండలం కొమిరి పంచాయతీకి చెందిన పోలుపతి సత్యనారాయణకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 1,01,200 రూపాయలు సహాయనిది సహాయనిధి చెక్కును స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు కొత్త ఎల్లవరం సర్పంచ్ కొల్లి రాంబాబు , చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ, మండల మాజీ యూత్ అధ్యక్షులు కర్రి నాయుడు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి తిరువీధి మహోత్సవం

**గోపాలపట్నం ప్రభాత వార్త**

సింహాద్రి క్షేత్ర మహిమను ప్రతిబింబిస్తూ, శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి ఉప ఆలయమైన కొండ దిగువన వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలలో భాగంగా నేడు స్వామివారికి అంగరంగ వైభవంగా తిరువీధి మహోత్సవం నిర్వహించబడింది. ఆధ్యాత్మిక శోభతో నిండిన ఈ పల్లకి సేవ సింహాచలం వీధులన్నిటినీ భక్తి పారవశ్యంతో ముంచెత్తింది. ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించిన పల్లకిలో స్వామివారిని ఆలయ వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లగా, మార్గమధ్యంలో భక్తులు అడుగడుగునా హారతులు, నిరంజనాలు సమర్పిస్తూ "గోవిందా గోవిందా" నినాదాలతో ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక తరంగాలతో నింపారు. చిన్నా-పెద్దా భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి దివ్య కటాక్షానికి పాత్రులయ్యారు.

## చీమలమెట్టపాలెం లో విద్యార్థి అదృశ్యం

**ఆనందపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

ఆనందపురం మండలంలోని గొట్టిపల్లి పంచాయితీ చీమలమెట్టపాలేనికి చెందిన బోడసింగి వినయ్ (20) అనే విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఈ మేరకు తల్లి వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. ఇంటర్ మీడియట్ పూర్తి చేసి కొమ్మది గాయత్రీ ఇంజినీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్నట్టు చెబుతున్న వినయ్ అన్నవరం వెళ్తున్నానని ఇంట్లో చెప్పి జనవరి 29న బయటకు వెళ్లాడు. ఆతర్వాత అతని నుంచి ఎటువంటి సమాచారం లేక పోవడంతో కంగారు పడిన కుటుంభ సభ్యులు వినయ్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని రావడంతో తల్లి వెంకటలక్ష్మి ఆదివారం ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సీఐ వాసు నాయుడు ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా కొమ్మాది గాయత్రి ఇంజినీరింగ్ కళాశాలలో వినయ్ మూడవ సంవత్సరం చదువుతున్నట్టు తెలియడంతో కుటుంబ సభ్యులు కళాశాలకు వెళ్లి ఆరా తీశారు. కాగా అక్కడ వినయ్ చదువుతున్నట్టు ఎటువంటి ఆధారాలు లేవు. అలాగే ఇంట్లో కూడా కళాశాల విద్యకు సంబందించిన ఎటువంటి పుస్తకాలు లేనట్టు కుటుంభ సభ్యులు అంటున్నారు. దీంతో వినయ్ అదృశ్యం మిస్టరీగా మారింది. పోలీసులు అన్ని కోణాలు లోను దర్యాప్తు జరుపుతున్నారు

## గాజువాకలో జరిగే శ్రీ సీతా రామలింగేశ్వర స్వామి వారి పరసు ఉత్సవానికి ట్రాఫిక్ ఆంక్షలు

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**

గాజువాకలో ఫిబ్రవరి 2వ తేదీ జరగనున్న శ్రీ సీతా రామలింగేశ్వర స్వామి వారి పరసు ఉత్సవం సందర్భంగా ప్రజల సౌకర్యార్థం గాజువాక ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. విశాఖపట్నం సిటీ నుంచి మల్కాపురం మీదుగా ఓల్డ్ గాజువాక వైపు వెళ్లే బస్సులు, కార్లు మరియు ఇతర ఫోర్ వీలర్ వాహనాలు జింక్ గేట్ - మింది గ్రామం - బీహెచ్పీవీ (బిహెచ్పివి) మార్గం ద్వారా వెళ్లాలని సూచించారు. అయితే టూ వీలర్లు, ఆటోలు ఓల్డ్ గాజువాక వైపు వెళ్లేందుకు అనుమతి ఉంటుందని తెలిపారు. అలాగే విశాఖపట్నం సిటీ నుంచి పెద్ద గంట్యాడ వైపు వెళ్లే బస్సులు, కార్లు తదితర వాహనాలు ఓల్డ్ గాజువాకలోని ఆల్ఫా హోటల్ వద్ద మలుపు తీసుకుని వంటిల్లు జంక్షన్ మీదుగా వెళ్లాలని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి జగ్గు జంక్షన్ - కేకేఆర్ వాటర్ ప్లాంట్ మార్గం ద్వారా కూడా పెద్ద గంట్యాడ చేరుకోవచ్చని తెలిపారు. ఇక కొత్త గాజువాక జంక్షన్ నుంచి బీసీ రోడ్డులోని నీటి ఏనుగు జంక్షన్ వరకు, అలాగే కొత్త గాజువాక జంక్షన్ నుంచి కణితి రోడ్డు మీదుగా ఎటువంటి వాహనాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. మోటార్ సైకిళ్లు, ఆటోలు, కార్లు, బస్సులు, లారీలు సహా అన్ని రకాల వాహనదారులు ఈ మార్గ సూచనలను పాటించి పోలీసులకు సహకరించాలని నగర పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

## ప్రజాప్రతినిధులకి,అధికారులకి పారిశుద్ధంపై కొరవడిన శ్రద్ధ

**పద్మనాభం,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

మండలంలో పలు గ్రామాల ప్రజాప్రతినిధులకు,అధికారులకు పారిశుధ్యంపై శ్రద్ధ కొరవడింది.దీంతో గ్రామాల ప్రారంభంలో రోడ్లపై ఉన్న చెత్త గ్రామాలకి వస్తున్న అధికారులకి, బంధువులకి స్వాగతం పలుకుతుంది.గ్రామాలలో పారిశుధ్య కార్మికులు ఉన్నప్పటికీ పలు గ్రామాలలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు వినియోగంలోకి రాకపోవడంతో గ్రామాలకి ఆనుకొని ఉన్న ప్రధాన రహదారులు చెత్తతో నిండిపోతున్నాయి. ఈ చెత్తనుండి వస్తున్న దుర్గంధను ప్రయాణికులు భరించలేకపోతున్నారు.అంతేకాకుండా చెత్తకుప్ప లవద్ద చేరుతున్న పశువులు,కుక్కలు రోడ్లపై ఉండడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు.గత ప్రభుత్వం నుండి ఈ కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. ప్రతి గ్రామం ముందున్న రోడ్ల పక్కన చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గ్రామాల ముందు రోడ్ల పక్కన ఉన్న చెత్తకుప్పలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## తప్పుదారులు వీడాలి పెందుర్తిలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**

పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షించడంలో భాగంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు పెందుర్తి సబ్ ఇన్స్పెక్టర్ భాస్కర రావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీషీటర్లను ఉద్దేశించి పోలీసులు మాట్లాడుతూ, వారి ప్రతి కదలికపై పోలీస్ నిఘా కొనసాగుతోందని స్పష్టం చేశారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే వారి ప్రవర్తన వల్ల కుటుంబ సభ్యులపై కూడా ప్రభావం ఉంటుందని గుర్తుంచుకోవాలని సూచించారు. సమాజంలో మంచి వ్యక్తులుగా మారేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తప్పుదారులు విడిచిపెట్టి చట్టానికి లోబడి జీవనాన్ని కొనసాగించాలని సూచించారు. సమాజ హితానికి తోడ్పడే విధంగా నడుచుకోవడం ద్వారా మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని వివరించారు. ఈ కౌన్సిలింగ్లో రౌడీషీటర్లకు ప్రోత్సాహకరమైన మాటలతో మార్పు అవసరాన్ని వివరించడంతో పాటు, శాంతియుత జీవనం గడపాలని పోలీసులు సూచించారు.

## అలరించిన కె.కాలనీ మున్సిపల్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

విద్యాభ్యాసం అందించిన పాఠశాల ఇప్పుడు లేనప్పటికీ ఆనాటి ఉపాధ్యాయిలూ ఇప్పుడూ లేనప్పటికి తమకు విద్యనిచ్చిన పాఠశాలను, నాటి తోటి విద్యార్థులను ఎప్పటికీ మరవమని చాటిచెప్పారు కె.కాలనీ మున్సిపల్ హైస్కూలు 199091 బ్యాచ్ పూర్వవిద్యార్థులు. సుమారు 35 ఏళ్ల క్రితం పాఠశాలను విడిచి వెళ్లిన విద్యార్థులు ఒక చోటకు చేరి ఆనాటి మధుర స్మృతులుగుర్తుచేసుకున్నారు. విశాఖపట్నం పోర్టు యాజమాన్యం అభివృద్ధిలో భాగంగా సాంబమూర్తి నగర్ పోర్టు క్వార్టర్స్ ను మూడు దశాబ్దాల క్రితం తొలగించింది. దీంతో పాటు ఇక్కడ కంచరపాలెం, పోర్టు కాలనీ, డిజెల్ లోకో షెడ్ కాలనీ, మేఘాద్రి గెడ్డ కాలనీలకు దశాబ్దాలుగా విద్యనందించిన కె.కాలనీ మున్సిపల్ స్కూలు మనుగడ కోల్పోయింది. దేశ విదేశాల్లో స్థిరపడిన ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం కంచరపాలెంలో ఒక కళ్యాణ వేదికలో ఆత్మీయకలయిక ఏర్పాటు చేసుకుని పాఠశాలను పూర్వ విద్యా స్మృతులను నెమరవేసుకున్నారు. ఇక్కడి స్కూలులో 1981 నుంచి 1991 వరకూ విద్యనభ్యసించి దేశ విదేశాల్లో స్థిరపడిన విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ, ఆనాటి విద్యా వైభవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఆనాటి ఉపాధ్యాయులు కస్తూరి, సూర్యకాంతం, ఫజురుల్లా, ఇతర అమరులకు నివాళులర్పించారు. కెనడాలో స్థిరపడిన ఇక్కడి పూర్వ విద్యార్థి కొరివి సురేష్, ఐఏఎస్ అధికారి, దూరదర్శన్ విజయవాడ ప్రాంతీయ వార్త విభాగం అధిపతి షఫీ మహమ్మద్, ప్రముఖ బిల్డర్ లక్ష్మణ రావు , కె.కోటపాటు, ఉపాధ్యాయురాలు తారకేశ్వరీ, పాకలపాటి రాధ, రక్షణ రంగంతో పాటు , పలు విభాగాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతోనే గౌరవప్రదమైన జీవనం
## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన త్రీ టౌన్ సీఐ పైడయ్య

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**

నగరంలో శాంతియుత వాతావరణాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఆదివారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ సీఐ పైడయ్య పాల్గొని రౌడీషీటర్లతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాత నేరస్తులు ఇకపై అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. తమ ప్రవర్తనను మార్చుకుని సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని సూచించారు. ప్రతి వ్యక్తి ప్రవర్తన కుటుంబ సభ్యులపై, సమాజంపై ప్రభావం చూపుతుందని గుర్తించాలని అన్నారు. సత్ప్రవర్తనతో, చట్టానికి లోబడి జీవిస్తూ, ఎటువంటి నేర కార్యకలాపాల్లో పాల్గొనకుండా ఉంటే రౌడీషీట్ల తొలగింపుపై సానుకూలంగా పరిశీలన చేస్తామని స్పష్టం చేశారు. అయితే పోలీస్ నిఘా నిరంతరం కొనసాగుతుందని, చిన్న తప్పిదం జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఉపాధి మార్గాలపై దృష్టి పెట్టి, కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీవన విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. యువతను తప్పుదారుల్లోకి నెట్టే చర్యలకు దూరంగా ఉండాలని, సమాజ హితానికి తోడ్పడే విధంగా మెలగాలని పిలుపునిచ్చారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీఐ విజ్ఞప్తి చేశారు.

## అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఎదు టస్వచ్ఛందంగా లొంగిపోయిన నలుగురు మావోయిస్టులు

**పాడేరు,ఫిబ్రవరి1, ప్రభాతవార్త:**




దక్షిణ బస్తర్ మరియు డీకేఎస్ జెడ్సీ ప్రాంతాలకు చెందిన నలుగురు మావోయిస్టులు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను వెల్లడించారు. దక్షిణ బస్తర్, కిస్టారం, మాడ్ మరియు బాసుగూడా ప్రాంతాల్లో (డి కే ఎస్ జెడ్ సి/ ఎస్ బి డి వి సి)పనిచేసిన లొంగిపోయిన మావోయిస్టులు. ఏరియా కమిటీ మెంబర్ మడివి కోసా, ఏరియా కమిటీ మెంబర్ వెట్టి నందే అలియాస్ కోసి, ఏరియా కమిటీ మెంబర్ మీడియం అయితె అలియాస్ సంగీత,రివల్యూషనరీ పీపుల్స్ కమిటీ అధ్యక్షుడు మరియు లాజిస్టిక్స్ సరఫరాదారుడు మీడియం లక్కు వీరు నలుగురు స్వచ్ఛంగా లొంగిపోయినట్లు ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టు ఏరియా కమిటి మెంబర్ మడివి కోసా భద్రతా బలగాలతో జరిగిన 07 ఎదురుకాల్పుల్లో పాల్గొన్నారన్నారు. మావోయిస్టు ఏరియా కమిటీ మెంబర్ వెట్టి నందే అలియాస్ కోసి నాలుగు ఎదురుకాల్పుల్లో పాల్గొన్నారు. మావోయిస్టు ఏరియా కమిటీ మెంబర్ మీడియం అయితె అలియాస్ సంగీత మూడు ఆకస్మిక దాడుల్లో (అంబుష్ ఆపరేషన్లో ఒక ఎదురుకాల్పులో పాల్గొందన్నారు. రివల్యూషనరీ పీపుల్స్ కమిటీ అధ్యక్షుడు మీడియం లక్కు దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన మావోయిస్టు దళాలు, కంపెనీలు మరియు బెటాలియన్లకు లాజిస్టిక్స్ మరియు సామగ్రి సహాయం అందించాడనీ ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. లొంగిపోయిన వారంతా మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో నిర్వహించిన బాధ్యతలు: మడివి కోసా ఏరియా కమిటీ మెంబర్, దక్షిణ బస్తర్ డివిసి/డి కే ఎస్ జెడ్ సి గా పనిచేశారన్నారు. 2009లో బాలల సంఘంలో చేరాడు. 2011లో పామెడ్ ఏరియా కమిటీలో దళం సభ్యుడిగా (దళం మెంబర్) పదోన్నతి పొందాడు. 2013 నుండి దక్షిణ ఉపజోనల్ బ్యూరో పరిధిలో పనిచేశాడన్నారు.. 2014-2016 మధ్య కంప్యూటర్ ఆపరేటర్గా విధులు నిర్వహించాడన్నారు. 2016లో దక్షిణ బస్తర్ డి వి సి కి బదిలీ అయి, లొంగిపోయే వరకు కంప్యూటర్ ఆపరేటర్గా కొనసాగాడన్నారు. వెట్టి నందే కోసి ( ఏసిఎం కిస్టారం ఏరియా కమిటీ,ఎస్ బి డి వి సి,డి కే ఎస్ జెడ్ సి) 2014లో గోల్లపల్లి ఏరియా కమిటీలో సిఎన్ఎం గా చేరిందన్నారు.. 20162018 మధ్య కిస్టారం ఏరియా కమిటీలో దళం సభ్యుడిగా పదోన్నతి పొందిందన్నారు. 2018లో అరెస్ట్ 2022 వరకు జైలులో ఉందన్నారు. 2022లో మళ్లీ మావోయిస్టు పార్టీలో చేరిందన్నారు. 2023లో డీకేఎస్జీ డాక్టర్స్ టీమ్ లో వైద్య శిక్షణ పొందిందన్నారు.. 2024లో డాక్టర్స్ టీమ్, కిస్టారం ఏరియా కమిటీలో ఎసిఎం గా పదోన్నతి పొందిందనీ ఎస్పీ తెలిపారు. 2025లో దర్బా ఏరియా కమిటీకి బదిలీ అయ్యి ప్రస్తుతం కొనసాగుతుందన్నారు..మీడియం అయితె ఆలియాస్ సంగీత 2005లో పొలంపల్లి ఏరియా కమిటీలో సిఎన్ఎం గా చేరిందన్నారు. 2007లో మాడ్ డి వి సి లో దళం సభ్యుడిగా పదోన్నతి పొందిందన్నారు. 2024 వరకు మిలిటరీ కంపెనీ నెం.1లో పనిచేసిందన్నారు.. 2024లో ఎసిఎం గా పదోన్నతి పొందిందన్నారు. 2025లో పామెడ్ ఏరియా కమిటీకి బదిలీ అయ్యి ప్రస్తుతం కొనసాగుతుందన్నారు.మీడియం లక్కు బాసుగూడా ఏరియా కమిటీల అధ్యక్షుడు చేరి లాజిస్టిక్స్ సరఫరాదారుగా పనిచేశాడన్నారు. దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన మావోయిస్టు దళాలు మరియు బెటాలియన్లకు ఆహార సరఫరా, సామగ్రి సహాయం మరియు లాజిస్టిక్స్ మద్దతు అందించాడన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల ఆపరేషన్లు తీవ్రతరం కావడం, కొత్త పోలీసు శిబిరాల ఏర్పాటు వల్ల కదలికలు పరిమితం కావడం మరియు ప్రాణభయ పరిస్థితులు ఏర్పడడం మావోయిస్టుల పట్ల ప్రజల మద్దతు తగ్గిపోవడం, వారి సిద్ధాంతాలపై విశ్వాసం కోల్పోవడం, నిరంతర లొంగుబాట్ల కారణంగా పార్టీ సిద్ధాంతాలపై నిరాశ పెరగడం...ఛత్తీస్గఢ్, ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన వరుస ఎదురుకాల్పులలో పలువురు సీనియర్ మావోయిస్టు నేతలు మరణించడంతో సంస్థ కార్యకలాప శక్తి తీవ్రంగా బలహీనపడటం.. ప్రభుత్వ పునరావాస విధానాలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న ఆకర్షణీయమైన లొంగుబాటు ప్రయోజనాలు ఆర్థిక సహాయం, భూమి, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు గురించి అవగాహన కలగడంతో తీవ్రవాదాన్ని విడిచి ప్రధాన స్రవంతి సమాజంలోకి తిరిగి చేరేందుకు ప్రేరణ పొందడంతో మావోయిస్టులు లొంగుబాటు కారణం అవుతున్నాయని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులను ప్రభుత్వ సంక్షేమ మరియు పునరావాస పథకాలను పూర్తిగా వినియోగించుకుని గౌరవప్రదమైన, శాంతియుత జీవితం గడపాలని ఎస్పీ కోరారు. అర్హులైన వారికి అన్ని ప్రయోజనాలు వెంటనే అందజేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ ప్రాయోజిత శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఇంకా ఇతర మావోయిస్టు క్యాడర్లు సమీప పోలీస్ స్టేషన్లో స్వచ్ఛందంగా లొంగిపోవాలని లేదా కుటుంబ సభ్యుల ద్వారా గానీ, నేరుగా సీనియర్ పోలీస్ అధికారులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ విజ్ఞప్తి చేశారు.

## గిరి ప్రాంతాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

### ఆ దిశగానే అరకు ఉత్సవాలు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**అరకులోయ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

పర్యాటకులకు ఆనందాన్ని ఇవ్వడంతో పాటు, గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పిస్తూ, గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పరచాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అరకు ఉత్సవాలను ఏర్పాటు చేసిందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు. అరకు ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం అరకు విచ్చేసిన మంత్రి సంధ్యారాణి విలేకరుల సమావేశంలో ప్రత్యేకంగా మాట్లాడారు. అరకు పేరు వింటుంటే సహజసిద్ధమైన అందాలు చూడడానికి నిత్యం పర్యాటకులు రావడం చూడడం జరుగుతుందని, అయితే కొత్తగా అరకు ఉత్సవాలని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విశాఖ, అనకాపల్లి, అరకు ఉత్సవాలు నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతంలో అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పాలన కొనసాగుతుందన్నారు. ఇప్పటికే అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన అరకు కాఫీకి ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే గిరిజన ప్రాంతంలో ఉండే చిరుధాన్యాలతో వంటకాలను తయారు చేస్తూ కొత్తగా తాళి క్రౌన్ అనే పేరుతో ముందుకు తీసుకు వస్తున్నట్లు తెలిపారు. రుచులను ఆస్వాదిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఈ సమావేశం లో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి , జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## మంచి ప్రేమ కథా చిత్రం శ్రీ చిదంబరం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



శ్రీ చిదంబరం గారు సినిమా ప్రతి ఇంట్లోని అన్ని జనరేషన్ లకూ నచ్చే మంచి లవ్ స్టోరీ అని సినిమా యూనిట్ పేర్కొంది. కొత్త తరహాలో చెప్పిన మంచి ప్రేమ కథా చిత్రం శ్రీ చిదంబరం గారు అని యూనిట్ పేర్కొంది. గ్రామీణ నేపధ్యంలో సాగే ప్రత్యేక అంశంతో సరికొత్తగా తీశాం అని దర్శకులు చెప్పగా కథాపరంగా దర్శకుని సూచనలు ప్రాక్టీస్ చేసి నటించామని హీరో హీరోయిన్ చెప్పారు. ఆదివారం హోటల్ గ్రీన్ పార్క్ లో ఏర్పాటు చేసిన మీడియా మీట్ లో దర్శకులు, హీరో హీరోయిన్ లు మాట్లాడారు. రాజమండ్రి గోదావరి యాసలో హీరోయిన్ పెర్ఫార్మెన్స్ బాగుంటుందని దర్శకులు వివరించారు. హీరో కష్టపడి చేసిన ప్రాక్టీస్ సినిమా రన్నింగ్ కి ఊపిరి పోసిందనీ చెప్పారు.ఈ స్వచ్ఛమైన ప్రేమకథ ఇంటింటి అన్ని ఏజ్ గ్రూప్ లకూ నచ్చే బెస్ట్ ఫిలిం గా నిలుస్తుందన్నారు. ఈ నెల 6న ఈ శ్రీ చిదంబరం గారు సినిమా విడుదల అవుతుందని ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ స్వచ్ఛమైన ప్రేమకథ అని దర్శకులు వినయ్ మీడియాకు చెప్పారు. శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి వినయ్ రత్నం దర్శకత్వం వహించారు. అభద్రతా భావంపై పోరాటమే ఈ సినిమా కథగా దర్శకులు వివరించారు. 32 రోజుల్లోనే షూటింగ్ పూర్తి చేశామని దర్శకుడు వినయ్ రత్నం దర్శకుడు వినయ్ రత్నం చెప్పారు. సమాజంలో మనల్ని మనం ఇతరులతో పోల్చుకోవడం వల్ల వచ్చే ఇబ్బందుల ఆధారంగా ఈ కథను రూపొందించాం అన్నారు. నిజమైన ప్రేమ అంటే మనల్ని మనం ప్రేమించుకోవడమే అని ఈ సినిమా చెబుతుందన్నారు. కేవలం 32 రోజుల్లోనే షూటింగ్ పూర్తి చేశాం అనీ, ఈ చిత్రంలోని ఐదు పాటల్లో ఒక పాటను ఆస్కార్ విజేత కీరవాణి గారు పాడటం మాకు దక్కిన గౌరవం అన్నారు. ఈ నెల6వ తేదీన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ను థియేటర్లలో చూడండని ఆయన కోరారు. నిజమైన ప్రేమ అంటే ఎదుటివారిని మెప్పించడం కాదు, మనల్ని మనం గౌరవించుకోవడమని దర్శకుడు వినయ్ వివరించారు. అభద్రతా భావాన్ని వదిలేస్తే జీవితంలో ఎవరైనా విజయం సాధించవచ్చని కంటెంట్ రైటర్ గోపినాథ్ తెలిపారు హీరో వంశీ తుమ్మ లఈ చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమవుతున్నారని చెప్పారు. హీరో వంశీ తుమ్మల మాట్లాడుతూ ఇది నా మొదటి సినిమా., రాజమండ్రి కుర్రాడినైన నాకు వైజాగ్తో మంచి అనుబంధం ఉందనీ,. ఇందులో నేను ఖిమెల్లకన్నుఖి ఉన్న యువకుడిగా, అభద్రతా భావంతో సతమతమయ్యే విభిన్నమైన పాత్రను పోషించానన్నారు. ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే మంచి లవ్ స్టోరీ ఇది అన్నారు. గోదావరి స్లాంగ్తో ఆకట్టుకోబోతున్నానని హీరోయిన్ సంధ్యా వశిష్ట చెప్పారు.నేను బెంగళూరు అమ్మాయినైనా, ఈ సినిమా కోసం ప్రత్యేకంగా గోదావరి మాండలికాన్ని ప్రాక్టీస్ చేసి నటించానన్నారు. షూటింగ్ సమయంలో లీలా, సురేష్, చిదంబరం పాత్రల మధ్య వచ్చే సన్నివేశాలు చాలా పాజిటివ్గా వచ్చాయన్నారు. ప్రమోషన్స్ కోసం ఏపీలో పర్యటించడం చాలా సంతోషంగా ఉందనీ అన్నారు.

## జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ , ఈస్ట్, వెస్ట్, సౌత్ ,నార్త్, పెందుర్తి ,గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీ జీ ఆర్ ఎస్ )కార్యక్రమం" సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో పారిశుద్ధం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.




# నేడు భావనా రుషి శూలాల సంబర మహోత్సవం

- ఘనంగా ఏర్పాట్లు విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న పలివెల వీధి.. తరలివస్తున్న భక్తులు.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

పద్మశాలీల కుల దైవం శ్రీ భక్త మార్కొండేయ భావనా రుషి స్వామి, శూలాల సంబర మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించేందుకు మార్కొండేయ సేవాసంఘం పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని పలివెల వీధిలో ఉన్న భావనా ఋషి ఆలయాన్ని ఈ సందర్భంగా విద్యుద్దీపాలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ శూలాల సంబరం సందర్భంగా ప్రభ మహోత్స కార్యక్రమం కీలకంగా నిర్వహిస్తారు. అంగరంగ వైభవంగా శ్రీ భావనా రుషి స్వామి పత్రి తేవడం జరుగుతుంది. ప్రతీ మాఘమాసం సందర్భంగా భవానా ఋషి శూలాల సంబరం ప్రతిష్టాత్మకంగా పద్మ శాలీలు నిర్వహిస్తారు.అదే విధంగా ఈ ఏడాది భారీఎత్తున నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి భజన కార్యక్రమం ప్రారంభమవుతాయి. ఈ శూలాల సంబర మహోత్సవం జరుగుతుంది. పత్రి కార్యక్రమం అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధనతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పెద్దఎత్తున ఉమ్మడి జిల్లాలతో పాటు కోస్తా జిల్లాల నుంచి భక్తులు కుటుంబ







సమేతంగా చేరుకొన్నారు. పలివెల వీధి, అద్దాల వీధి ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ శూలాల సంబర మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నడూ చూడని విధంగా ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయకమిటీ మనంగా ఏర్పాట్లు చేసింది. ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. ఈ సంబరంలో పాల్గొనేందుకు ఉత్తర కోస్తా ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి పద్మశాలీ కులసంఘు నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు రానున్నారు. ఈ ఏడాది ఆలయ కమిటీ సంబరం ఘనంగా నిర్వహించేందుకు పలు సంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు ఇప్పటికే ఉమ్మడి విశాఖ జిల్లా నలుమూలల నుంచి ఈ సంబరాలు చూసేందుకు భక్తులు తరలివస్తున్నారు పలివెల వీధి అంతా సందడి వాతావరణం నెలకొంది ఈ ఉత్సవాలు జయప్రదం చేసేందుకు భక్తులు సహకరించాలని మార్కండేయ కమిటీ పిలుపునిచ్చింది. సోమవారం రాత్రి పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు సేకరించాలని ఆలయ కమిటీ కోరింది.

## ఉత్తరాంధ్ర జిల్లాలో అనకాపల్లి గౌరమ్మ జాతరకు ఒక ప్రత్యేకత ఉంది

- రాష్ట్ర శాసనసభ సభపతి అయ్యన్నపాత్రుడు

**అనకాపల్లి ఫిబ్రవరి 1: (ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాలో అనకాపల్లి గౌరమ్మ జాతర కు ఎంతో ప్రత్యేకత ఉందని సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా ఈ జాతర నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం రాత్రి ఉత్తరాంధ్రలోని ఎంతో ప్రసిద్ధి చెందిన గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం సందర్భంగా రాష్ట్ర శాసన సభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు కుటుంబ సభ్యులతో వారి నివాసంలో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా దాడి కుటుంబంతో తనకున్న అనుబంధమును గుర్తు చేసే విధంగా ఎంతో ఆత్మీయంగా గడిపారు. అనంతరం సంత బయలు వద్ద ఉన్న సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూ ప్రజలను ఉత్సాహపరుస్తూ ఉత్తరాంధ్ర జిల్లాలోని గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవమునకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్నదని సంక్రాంతి పండుగ తర్వాత ఈ ప్రాంతంలో జరుపుకునే అతిపెద్ద పండుగ అని అన్నారు. అనంతరం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ దాడి జైవీర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ని గజమాలతో ఘనంగా సత్కరించారు.

## సంత్ గురు రవిదాస్ భోదనలు అనుసరణీయం విష్ణు కుమార్ రాజు

**అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**



సంత్ రవిదాస్ 649 వ జయంతి కార్యక్రమం భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు గొటివాడ స్మార్ట్ కుమార్ ఆధ్వర్యంలో ఎం. పి. కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని సంత్ గురు రవిదాస్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు మాట్లాడుతూ ఖిమనుషులంతా ఒక్కటే ఖి అనే నినాదంతో ప్రజల్లో తన కవితలు ద్వారా చైతన్య పరుస్తూ అనేక భక్తి ఉద్యమాలు చేపట్టారని,ఈ దేశంలో అణగారిన వర్గాలకు గౌరవం, హక్కులు కల్పించాలన్న భావనకు సంత్ రవిదాస్ బోధనలు బలమైన ఆధారమని అన్నారు. అదేవిధంగా సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా దళితుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం అనేక విప్లవాత్మక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ చిందాడ నూకేష్, బీజేపీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్సులు బొడ్డేడ నాగేశ్వరావు, బొల్లవరపు రత్న భరత్, పలకా రవి, కంచిపాటి వెంకట సన్యాసి రావు, భూపతి అప్పారావు, కచ్చా శ్రీను, నిద్దాన కామేష్, తోమంద్రు అప్పారావు, ఎర్ర అచ్చిం నాయుడు, భానుమతి,సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

**అనకాపల్లి ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**



రాష్ట్రవ్యాప్తంగా తిరుమల స్వామి వారి లడ్డు కల్తీ పై నిరసనలు వ్యక్తం అవ్వడంతో జగన్ రెడ్డి అండ్ గ్యాంగ్ కావాలనే లడ్డు కల్తీ విషయం మరిచిపోవాలని డైవర్షన్ పాలిటిక్స్ మొదటి నుంచి అలవాటు పడిన జగన్ రెడ్డి కనుసన్నలలో అంబటి రాంబాబు తెలుగుదేశం శ్రేణులను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నాడని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం పార్క్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి శ్రేణులు నిరసనలు వ్యక్తం చేసి అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పైన వారి కుటుంబ సభ్యుల పైన సభ్య సమాజం సిగ్గు పడేవిధంగా మాట్లాడ్డం చూస్తుంటే రాష్ట్రంలో అల్ల కల్లోలం చేయడానికి కుట్రలు పన్నుతున్నట్టుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని రాజకీయ లబ్ది పొందడానికే ఇటువంటి నీచానికి ఒడిగట్టడం దుర్మార్గమని, అంబటి రాంబాబు చర్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ, బోడి వెంకటరావు, కాంద్రేగుల సత్యనారాయణ, పిళ్ళా తారాకేష్, మల్ల గణేష్, పొలిమేర నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆడారి తులసిరావు 88వ జయంతి వేడుకలు..

**ఎలమంచిలి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



స్వర్గీయ ఆడారి తులసీరావ్ 88వ జయంతి సందర్భంగా ఆదివారం తులసి ఘాటు వద్ద గల విగ్రహానికి ఆడారి జయమ్మ, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తులసి ఘాటు వద్ద తప్పెటగుళ్ళు, కోలాటములు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరీ డైరెక్టర్లు కాటమయ్య, రెడ్డి రామకృష్ణ, దాడి పవన్ కుమార్, గేదెల సత్యనారాయణ, సుందరపు గంగాధర్, శ్రీరామ్ రెడ్డి సూర్యనారాయణ, ఆడారి శ్రీధర్, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొబ్బరి ఒలుపు ముఠా కార్మికులతో సిఐటియు భేటీ సమ్మెకు పిలుపు

**(రాంబిల్లి ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**




రాంబిల్లి మండల కేంద్రంలో కొబ్బరి ఒలుపు, ముఠా కార్మికులు, సిఐటియు నాయకులు సమావేశమయ్యారు, ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జి దేవుడు నాయుడు మాట్లాడుతూ ఈనెల 12వ తారీకు నా జరుగు దేశవ్యాప్త సమ్మెకు అందరూ కలిసికట్టుగా మన హక్కుల కోసం పోరాడాలని అన్నారు, సమ్మె కరపత్రాలను విస్తృతంగా పంచారు, కార్మికులకు నష్టం చేసిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ఎంతో కాలం నుండి ముఠా కార్మికులు, కొబ్బరి ఒలుపు కార్మికులు, ఆటో కార్మికులు, మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు తమకు ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని సంక్షేమ పథకాలు అందించాలని అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి ఎటువంటి సంక్షేమ చర్యలు చేపట్టలేదు అని అన్నారు, ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వస్తు రూపంలో ను, సేవలు రూపంలోనూ, ఆర్థికంగా ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఎంతో ఆదాయం వస్తున్న ఈ రంగాలకు ప్రభుత్వం నుండి ఎటువంటి చేయూత లేదని ఆవేదన వ్యక్తం చేశారు, సమగ్ర చట్టం కల్పించి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు బి. ముసలయ్య ఆది బాబు, సింహాచలం, సత్తియ, చిన్న మరియు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా చక్రస్నానం సత్కారం

**చోడవరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



చోడవరంలో గల అతి పురాత శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీశ్రీ కేశవ స్వామివారి 753వ వార్షిక కళ్యాణ ఉత్సవంలో భాగంగా ఆదివారం స్వామివారి కి చక్రస్నానం పూర్ణాహుతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అంతకుముందు ఉదయం సుగంధ ద్రవ్యాలు తో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 175 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నాలుగో తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు.

## కేంద్ర బడ్జెట్ పై ఎంపీ సీఎం రమేష్ హర్షం

**అనకాపల్లి ఫిబ్రవరి 1; (ప్రభాతవార్త)**



దేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 జాతీయ బడ్జెట్‌ను రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డా. సి.ఎం రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ బడ్జెట్‌లో రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక వృద్ధిని కొనసాగించేలా తీసుకున్న నిర్ణయాలు ప్రశంసనీయమని అన్నారు. వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించడం దేశ నారీశక్తికి గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ బడ్జెట్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. హైస్పీడ్ రైల్వే కారిడార్లతో రాష్ట్రానికి మెరుగైన అనుసంధానం, అరకు, పులికాట్ సరస్సుల పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక నిధులు, అరుదైన భూ ఖనిజాల ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి అవకాశం కల్పించడం వల్ల పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. పట్టణాభివృద్ధి, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి భారీగా నిధులు కేటాయించడం, మహిళల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తాయని అన్నారు.మొత్తంగా దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుతూ,అన్నివర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకున్న ఈబడ్జెట్‌ను సూపర్ బడ్జెట్‌గా అభివర్ణిస్తూ కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

## ఘనంగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు "నానాజీ" పుట్టినరోజు వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల పరిషత్ ఉపాధ్యక్షులు సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం నానాజీ పుట్టినరోజు వేడుకలను అభిమానులు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉప సర్పంచ్ వీసం రాజు, అల్లాడ కొండబాబు, పెద్దిరెడ్డి రమేష్, అల్లాడ తాతారావు, గొడుగుల బంగార్రాజు, దేవవరపు లోవరాజు, అడ్డూరి సోమేశు, ముద్ద శ్రీనివాసరావు ముద్దా శ్రీనివాసరావు, పలువురు యువకులు ఉన్నారు.

## గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**ఎస్ రాయవరం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



కోటఊరట్ల మండలం గొట్టివాడ పంచాయతీ పరిధిలోని అణుకు గిరిజన గ్రామాన్ని రాష్ట్ర హోం మంత్రి అనిత సందర్శించి గిరిజనులకు పలు హామీలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి నిత్యవసర సరుకులు బియ్యం. పంచదార పంపిణీ చేశారు. అణుకు గిరిజనులు హోం మంత్రి అనిత కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం మా గ్రామంలో ఒకటో తేదీకి రేషన్ సరుకులు అందడం ఎంతో సంతోషంగా ఉందని.సుమారు ఆరు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే వారిమన్నారు. అలాగే గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని కూడా నెరవేరుస్తామని .ఈ టవర్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కోటవురట్ల తహశీల్దార్ ఇప్పటికే కేటాయించగా, త్వరలోనే ఈ ప్రాంతంలో ఎయిర్‌టెల్ సెల్ టవర్ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సందర్భంగా గిరి పుత్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు

## వైభవంగా పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం..

**ఎలమంచిలి ,ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**





పట్టణంలోని పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం చంద్రమాన విశ్వాసు నామ సంవత్సర మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం రామలింగేశ్వర స్వామి కళ్యాణం అతి వైభవంగా నిర్వహించారు. స్వామివారిని సాయంత్రం పల్లకిలో నగర పురవీధుల్లో ఊరేగించి అనంతరం బంగారు సత్య బంగారు శెట్టి గృహామునందు ఎదురు సన్నాహం చేసిన తరువాత పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి దివ్య కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 1 ప్రభాత వార్త)**



ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బంగారు చిట్టి ఆధ్వర్యంలో కార్యక్రమంయస్. రాయవరం మండలం రేవుపోలవరం గ్రామంలో మాఘ పౌర్ణమి జాతర సందర్భంగా ఆదివారం ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రతి ఏడాది మాఘ పౌర్ణమి జాతరలో భాగంగా పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులకు ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేస్తారు. ఈ ఏడాది కూడా మజ్జిగ పంపిణీ చేపట్టినట్లు నిర్వాహకులు బంగారు చిట్టి తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులకు ఈ మజ్జిగ పంపిణీ ఎంతగానో దాహార్తి తీరుస్తుందని. కార్యక్రమంలో చేపల రాజేరావు, చోడిపల్లి ఎర్రయ్య, పుసర్ల లోవరాజు, ఎరిపల్లి ముసలి, గరికిన రమణ, గరికిన అప్పలరాజు, బాలాజీ రోహిత్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబుపై మండిపడ్డ టిడిపి నాయకులు..

**( నక్కపల్లి రూరల్/ అడ్డు రోడ్డు /ప్రభాతవార్త)**




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు పై టిడిపి శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఒక బాధ్యత గల ప్రజా ప్రతినిధి గా ఉన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు జ్ఞానములేని వ్యక్తిగా వ్యవహరించి 40 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఒక గొప్ప వ్యక్తిని ఈ విధంగా మాట్లాడటం సమాజం తల దించుకునే విధంగా వ్యవహరించాలని, అటువంటి వ్యక్తిని క్షమించాల్సిన అవసరం లేదని ,తక్షణమే తీసుకోవాలని కోరుతూ టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి నాయకత్వంలో మండల మహిళా అధ్యక్షురాలు, సర్పంచ్ మున్నిషా బేగం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేశారు.

## యాదవులు అన్ని రాజకీయ పదవులకు పోటీ చేయాలి

- అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ పిలుపు

**కశింకోట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త;**



యాదవులు అన్ని రాజకీయ పదవులకు పోటీ చేయాలనీ రాష్ట్ర అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ పిలుపు నిచ్చారు. కశింకోటలో ఆదివారం నూకాంబిక ఫంక్షన్ హాల్లో అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంగళరావు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో యాదవులకు ఘన చరిత్ర ఉన్నదన్నారు. యాదవ రాజులు రాజ్యాలను పాలించారని సందర్భంగా గుర్తు చేశారు. భారతదేశంలో శ్రీకృష్ణ పరమాత్ముడు అందించిన భగవద్గీత ద్వారా రాజకీయ పార్టీలు రాజకీయం చేస్తున్నారన్నారు. యాదవులు గొర్రెలు మేకలు పెంపకం వలన సమాజానికి, వ్యక్తిగత అభివృద్ధికి దూరమయ్యారన్నారు. యాదవులు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. యాదవులలో చదువు లేకపోవడం వలన ఆర్థికంగా, రాజకీయంగా వెనక పడ్డారన్నారు. అనంతరం అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ అధ్యక్షుడిగా రెండోసారి భరణికాన బాబురావును, జిల్లా యాదవ మహిళా సంఘం అధ్యక్షురాలుగా కాణిపాకం వరసిద్ధి వినాయక దేవస్థానం డైరెక్టర్ చల్ల కృష్ణవేణి నానాజీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం నాయకులు భరణికాన నరసింహమూర్తి, సబ్బి శ్రీనివాసరావు, కరక సోమునాయుడు, పంచదార్ల సూరిబాబు, ధూళి రంగనాయకులు, పంచదార్ల కన్నారావు, వియ్యపు సింహాచలం, బుచ్చి పేట ఎంపీపీ దాకరపు నాగేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**కశింకోట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త;**



మండలంలోని బయ్యవరంలో 8889 కశింకోట హైస్కూల్ లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరిగింది.బాల్య మిత్రులు కలవగానే ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.బాల్యస్మృతులను నెమరువేసుకుంటూ కొన్నీ సంవత్సరాలు వెనక్కి వెళ్లారు. చిన్నపిల్లల్లా ఆడుతూ,పాడుతూ ఆటలతో ఆదివారం ఆనందంగా గడిపారు. అనంతరం వారు చదివిన అదే హైస్కూల్ లో అటెండర్ గా పని చేస్తున్న పల్లా రమణ ను ఘనంగా దుశ్శాలువా తో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేగి గోపీకృష్ణ,డి.గోపీనాథ్, నాగన్నదొర,కోడూరి కామేష్, గౌస్ మొహియుద్దీన్,ఓ వి ఎల్ ఎన్ మూర్తి, టి.శ్రీనివాస్, దేవా,బి.శివ రామకృష్ణ, పాలూరి లోవరాజు ఆరిపాక వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## మాఘ పౌర్ణమి సందర్భంగా మహా అన్నదానం

**చోడవరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త;**



మాఘ పౌర్ణమి పురస్కరించుకొని చోడవరం స్వయంభు గౌరేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దాతలు కురచా నారాయణమూర్తి వెంకటలక్ష్మి, వారి కుమార్తె జ్యోత్స్న సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మాఘ పౌర్ణమి సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే ప్రతి నెల మొదటి ఆదివారం కోపరేటివ్ కాలనీలో గల ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు సుమారు 500 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించారు ఆలయ కమిటీ చైర్మన్ వింజమూరు శంకర్, తాడిపనసారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ గూనూరు సురేష్, ఈవో సత్యనారాయణమూర్తి, ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి, ప్రధాన అర్చకుడు గుంటూరు శాంతాచార్యులు, గుంటూరు వాసు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ తత్వం ద్వారా యోగవిద్య కు మరింత ఔన్నత్యం

**అనకాపల్లి,పిబ్రవరి1:(ప్రభాత వార్త)**



పోటీ తత్వం పెంపొందడం ద్వారా యోగ విద్య ఔన్నత్యం మరింత పెరుగుతుందని యోగా,స్పోర్ట్స్ అషోషియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు గొట్టిపాటి రామకృష్ణ అన్నారు. యోగాను క్రీడలకు అనుసందానం చేస్తూ జాతీయ క్రీడాబివృద్ధి సంస్థ చారిత్రాత్మక నిర్నయం తీసుకోవడం పట్ల ఆయన హర్షం ప్రకటించారు. మండల ,జిల్లా స్తాయిలో యోగా, స్పోర్ట్స్ అషోయేషన్ బలోపేతం చేసే చర్యల్లో బాగంగా అనకాపల్లి లో ఆదివారం సంస్థ సబ్యులతో ఆయన సమేషమయ్యారు. అషోషియేషన్ బలోపేతం చేసేందుకు స్తానిక ప్రతినిదులు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఒలింపిక్ స్తాయిలో యోగా పోటీలు జరగనున్నపరిణామం, అసన్నమైందన్నారు. యోగ విద్యలో అనకాపల్లి జిల్లాలో పాఠశాల విద్యార్థులు సాదిస్తున్న ప్రగతిని ఈ సమావేశానికి అద్యక్షత వహించిన అనకాపల్లి జిల్లా యోగాసన, స్పోర్ట్స్ అసోసియేషన్ అద్యక్షులు రవిశంకర్ ఆంజనేయులు వివరించారు.యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ కి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చే గుర్తింపు రావడం ,భవిష్యత్ కార్యచరణలపై సమావేశంలో పాల్గొన్న పలువురు సబ్యులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి అసోసియేషన్ కి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు మంచి గుర్తింపుని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారత స్వామి ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యక్షులు శ్రీ దుర్గారావు , ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.రామ్మూర్తి, ప్రముఖ యోగ గురువు చలం , అనకాపల్లి ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కెఎం నాయుడు , ప్రముఖ వ్యాపార వేత్త కొవ్వూరు గంగిరెడ్డి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మోటూరు నాగేశ్వరావు , నగర ప్రముఖ యోగ ప్రోత్సాహకులు , వివిద ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఉత్సవాల్లో" బోడపాటి"

**(నక్కపల్లి ,ప్రభాతవార్త )**



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా మొట్టమొదటిసారిగా అనకాపల్లి జిల్లా కేంద్రంగా నిర్వహించిన అనకాపల్లి ఉత్సవ అత్యంత విజయవంతంగా జరిగింది. శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ సిహెచ్. అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ,ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో పాటు పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు నాయకులతోపాటు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అస్వస్థకు గురైన సిపిఎం నాయకురాలు

**కసింకోట, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త;**

కశింకోటకు చెందిన సీనియర్ సిపిఎం నాయకురాలు బొడ్డేడ సూర్యలక్ష్మీ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో ఇంటికి పరిమిత కావడంతో ఆదివారం పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ,, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే లోకనాథం, ఐద్వా జిల్లా మాజీ నాయకురాలు ఎం పద్మజా సుమిత్ర, 5వ జిల్లా ప్రధాన కార్యదర్శి డిడి వరలక్ష్మీ, కోశాధికారి సూర్యప్రభ సుభాషిని మనీ, దాకారపు శ్రీనివాసరావు తదితరులు సూర్యలక్ష్మిని పరామర్శించారు.

ong-6_ong-6.qxd 2/2/2026 12:47 AM Page 1






## పదోతరగతి పరీక్షలు వ్రాయడానికి 513 మంది సిద్ధం: యంఇఓ

**రాజవొమ్మంగి, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో 10 ఉన్నత పాఠశాలల నుండి 513 విద్యార్ధినీ, విద్యార్థులు పదో తరగతి పరీక్షలను వ్రాయడానికి సిద్ధంగా ఉన్నారని యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణ దొర అన్నారు. జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత అశ్రమ పాఠశాల, సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత అశ్రమ పాఠశాల, రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలురు ఉన్నత పాఠశాల, రాజవొమ్మంగి జడ్పీ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను వ్రాయడానికి అవసరమైన సౌకర్యాలను ఇప్పటికే పరిశీలించా మన్నారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ. 2 టి. సూరయ్య రెడ్డి, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది ఉష, సుజాత, ఏసుబాబు పాల్గొన్నారు.

## ఘనంగా నంది దేవుడి పండుగ

**డుంబ్రిగుడ: ఫిబ్రవరి: 01:( ప్రభాతవార్త:)**



మూడేళ్లకొమారు జరిగే నంది దేవుడు పండుగ కోసంగి గ్రామంలో ఘనంగా జరిగింది. గిరిజన సాంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్న నంది దేవుడు పండుగకు గిరిజనులు భారీగా తరలివచ్చారు. గిరిజన ఆచార సాంప్రదాయల నడుమ నిష్టతగా గిరిజనులు పండుగను జరుపుకోవడం తరతరాలుగా ఆనావయితిగా వస్తోంది. ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల గిరిజన ప్రజానిక పూజలతో నిర్వహించే పండుగకు ప్రత్యేక సంతరించుంది. చుట్టు పక్కల గ్రామాల గిరిజనులతో కోసంగిలో పండుగ వాతరణం నెలకొంది. రెండో రోజు జరిగిన పండుగలో గిరిజన సంప్రదాయ నృత్యం థింసాతో గిరిజనులు పండుగను ఘనంగా స్థానిక సర్పంచ్ వెంకట్రావు నేతృత్వంలో పండుగలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

## 2,100 మేకలు గొర్రెలకు వైద్య సేవలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో ప్రభుత్వ పశువైద్య శిబిరాలు 31తేదీతో ముగిసాయని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా. తరుణ్ కుమార్ తెలిపారు. 19 పంచాయితీ కేంద్రాల్లో జరిగిన పశువైద్య శిబిరాల్లో 1,100 గొర్రెలకు మాసూచి వ్యాధి సోకకుండా టీకాలు వేయడం జరిగిందని అన్నారు. 1,000 మేకలు, గొర్రెలల్లో వచ్చే నట్టల నివారణకు మందులు వేశామన్నారు. తెలుపు, నల్ల జాతి పశువులు, కోళ్లకు కూడా వైద్య సేవలను అందించినట్లు వివరించారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు ఒక టీమ్ కు పర్యవేక్షణ విధులను నిర్వహించిన్నట్లు తెలిపారు. ప్రతీ రైతు పశువులు బీమాను చేయించుకోవాలని అన్నారు. 19 పశు వైద్య శిబిరాల వద్ద 12 మంది సచివాలయ సహాయకులు వైద్యసేవలను అందించారని డా. తరుణ్ కుమార్ అన్నారు.

## కింద్ర.. కాకరపాడు రోజూ రెండుసార్లు బస్సు సర్వీసులు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**




ఏలేశ్వరం నుండి లబ్బర్తి మీదుగా కాకరపాడు వరకూ బస్సు సర్వీసులు ఆదివారం నుండి ప్రతీ రోజూ రెండు సార్లను కొనసాగిస్తున్నట్లు ఏలేశ్వరం డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఉదయం ఏడు గంటలకు ఏలేశ్వరం డిపోలో బయలు దేరి లబ్బర్తి, కింద్ర మీదుగా కాకరపాడు చేరుకొని అక్కడ నుండి రాజవొమ్మంగి మీదుగా ప్రత్తిపాడు, సామర్లకోట వెళుతుందన్నారు. మరలా సామర్లకోట నుండి అదే రూటులో రెండోసారి 4 గంటలకు ఏలేశ్వరం డిపోలో బయలు దేరుతుందన్నారు. ప్రతీరోజు ఏలేశ్వరం డిపో నుండి ఉదయం 7 గం., సాయంత్రం 4 గం. లకు బస్సు సర్వీసులు ఉన్నాయన్నారు. మారుమూల గ్రామాల వారికి నర్సీపట్నం, విశాఖ పట్నం వెళ్ళడానికి ఈ బస్సు సర్వీసు ఉపయోగపడుతుందని మేనేజర్ అన్నారు.

## మొల్లిమెట్లలో వనమూలికా వైద్య కేంద్రం శంకుస్థాపన

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం లబ్బర్తి పంచాయితీ మొల్లిమెట్ల గ్రామంలో 31 తేదీ శనివారం లయ సంస్థ తోబీసా ఆధ్వర్యంలో వనమూలికా వైద్య కేంద్రం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో తోబీసా మాట్లాడుతూ అనేక వ్యాదులు నుండి కాపాడుకోవడం కోసం వనమూలికలను కాపాడుకోవాలని అన్నారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను వివరించారు. జర్మనీ దేశస్తులు కార్యక్రమానికి వచ్చారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, గంపా నాగరాజు, వజ్రపు అప్పారావు, ఈపూరి రమణ, గుమ్మడి లోవప్రసాద్, అనేక గ్రామాల నుంచి యువత, మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

## అరకలోయలో మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

**- పద్ధతి మార్చుకోకపోతే భవిష్యత్తులో వైసీపి కాలగర్భంలో కలిసిపోతుంది చైర్మన్ దొన్ను దొర**

**అరకులోయ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి నాయకుడు మాజీమంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అరకులోయలో ఆదివారం ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర నేతృత్వంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం అంబటి రాంబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు . ఈ సందర్భంగా చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు ఎలాంటి స్థానం లేదన్నారు. అంబటి రాంబాబు పిచ్చేక్కి మాట్లాడుతున్నారని, తమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి గురించి ఇస్తానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గతంలో వైసిపి అభివృద్ధి సంక్షేమాన్ని మర్చిపోవడం వలనే ప్రజలు ఆ పార్టీకి 11 స్థానాలు ఇచ్చారని, భవిష్యత్తులో ఆ స్థానాలు కూడా రావని, వైసీపీ పార్టీ భవిష్యత్తులో కాలగర్భంలో కలిసిపోతుందని చైర్మన్ దొన్ను దొర అన్నారు. కూటమి ప్రభుత్వం పాలన అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతుందని చెప్పారు. ఎంతోమంది నిరుద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొరి బొరి లక్ష్మి, టిడిపి అరకు మండల అధ్యక్షుడు లోకోయి మహదేవ్, మాజీ అధ్యక్షుడు శెట్టి బాబురావు, పెదలబుదు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, పార్టీ దుంబ్రిగూడ మండల అధ్యక్షులు ఆనంద్, టిడిపి నాయకులు వెంకట్, నాగరాజు, ఆనంద్, మోహన్ దాస్, వార్డు సభ్యులు త్రినాథ్, మహిళ నాయకులు ద్రౌపతి, నూక రత్నం, జనసేన పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి చిరంజీవి, సమర్ధి రఘునాథ్, బిజెపి ఏఎస్ఆర్ జిల్లా విజిలెన్స్ సభ్యులు వంతల దేవదాసు, రాం చందర్ తదితరులు పాల్గొన్నారు.

## పొదల్లో దొరికిన పసిబిడ్డ కేసును చేదించిన చింతూరు పోలీసులు.

**చింతూరు ఫిబ్రవరి 1 ప్రభాత వార్త**



గత నెల 23 న కల్లేరు వద్ద పొదల్లో దొరికిన మగ శిశువు కేసును ఆదివారం చింతూరు పోలీసులు చేదించారు. ఆ పసి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి స్వగ్రామం ఒరిస్సా లోని మల్కానిగిరి జిల్లా దయల్తాంగ్ గా గుర్తించారు. ఆటో డ్రైవర్స్ ఇచ్చిన సమాచారం తో కూపి లాగిన పోలీసులు వారిని ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో స్టేషన్ కు పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. దాంతో పసిబిడ్డ కేసు సుఖాంతం అయింది.

# ఎస్.ఆర్.శంకరన్ ఆడిటోరియం ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**- ఎస్.సి.ఏ నిధులతో**

**అత్యాధునిక హంగులతో నిర్మాణం**

**పాడేరు,ఫిబ్రవరి1, ప్రభాతవార్త:**





అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఎస్.ఆర్ శంకరన్ ఆడిటోరియంను గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా చింతలవీధి గ్రామంలో ఎస్.సి.ఏ (ప్రత్యేక కేంద్ర సహాయ ) నిధులు రూ. 1.50 లక్షల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన ఎస్.ఆర్. శంకరన్ ఆడిటోరియాన్ని కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి అట్టహాసంగా రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి,అల్లూరి జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మడి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజా, అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహిత్, రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరిసా దేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజన బిడ్డల, ఉపాధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి నూతన ప్రతిపధనలతో ఐ టి డి ఏ లు ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి ఎస్.ఆర్. శంకరన్ అని, వారి పేరు మీద ఈ ఆడిటోరియం నిర్మించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఆడిటోరియం స్థానిక ప్రజలకు, విద్యార్థులకు వివిధ సాంస్కృతిక, విద్యా సంబంధిత కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా రూపుమాపి, యువత కు ప్రత్యామ్యయంగా స్కాల్ డెవలప్మెంట్, అంతర్ పంటలు, కాఫీ, మెరియాలు పంట వైపు మొగ్గ చూపేలాప్రోత్యహిస్తున్నమన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వాల సామన్యంతో ప్రతి గ్రామనికి రోడ్డు, మంచినీటి ఏర్పాట్లు చేస్తూ డోల్ మోత రహిత గ్రామాలుగా,జిల్లాగా రూపు దిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావన్, గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బొర్రా నాగరాజు, జానపద అకాడమీ చైర్మన్ వంపూరి గంగు లయ్య, పాడేరు ఎంపీపీ సోనారి రత్నకుమారి, చింతల వీధిగ్రామ సర్పంచ్ వంతల సీతమ్మ,లగిశపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ,మాజీ ఏంపిపి బోర్ర విజయరాణి,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ డేవిడ్ రాజు,డిఇ ట్రైబల్ వెల్ఫేర్ సింహాచలం,ఏఇ దుర్గాప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజమైన పేదవారికి సహాయం చేయడమే అసలైన మానవత్వం

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**



కష్టాల్లో ఉన్న నిజమైన పేదవారికి సహాయం చేయడమే అసలైన మానవత్వం అవుతుం దని, ఎంపిపి కారం లక్ష్మీ అన్నారు. ఆదివారం మండలంలోని రామవరం గ్రామ పంచాయతీ పరిధిలోగల సోడేరుపాడు గ్రామంలో, తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, వైరా పట్టణానికి చెందిన సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వారు, ఎంపిపి లక్ష్మి చేతుల మీదుగా గిరిజనులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడారు. సుమారు 200 కిమీ దూరంలోని వైరా పట్టణం నుండి, పేద గిరిజనులకు దుస్తులు పంపిణీ చేయటానికి అత్యంత మారుమూల గిరిజన గ్రామానికి రావటం అభినందనీయమన్నారు. సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి సభ్యుల ఆలోచనను ఆమె అభినందించారు. అభివృద్ధికి ఆమడ దూరంలో, కనీసం రహదారి సౌకర్యంలేని మారుమూల గ్రామాల్లోని నిరుపేద గిరిజనులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తే, వారు సహాయం చేసిన వారిని జీవితాంతం గుర్తించుకుంటారన్నారు. తమ సంపదలో నుండి కొంత పేద ప్రజలకు ఏదో ఒక రూపంలో సహాయం అందించాలని భావించేవారు, ఇటు వంటి నిరుపేదలను ఎంచుకొని సహాయం చేయాలని ఆమె సూచించారు. అటువంటి వారికి సహాయం చేయటం ద్వారా తాము చేసిన సహాయానికి మనస్సుకు తృప్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మాలవీదాస్, తల్లాడ ఎంపిఒ ఏనుగు.సురేష్ బాబు, ఆ సంస్థ ప్రతినిధి, బిజెపి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు.సుమన్ బాబు, ప్రతినిధి శోభన్ బాబు, వి.ఆర్.పురం మండలం, శ్రీరామగిరి సర్పంచ్, సిపిఎం పోలవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పులి.సంతోష్ కుమార్, వి.ఆర్.పురం సీనియర్ పాత్రికేయులు ఎస్.కె.ఇబ్రహీం (వార్త), సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సోయం.చిన్నబాబు, ఆ పార్టీ మండల కమిటి సభ్యులు కారం.సుందరయ్య, సీనియర్ నాయకులు కుంజా.నాగిరెడ్డి, స్థానిక నాయకులు గొర్రె.రాజు, కుంజా.సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## దూషణల రాజకీయాలు ఖండనీయం

**- అంబటి వ్యాఖ్యలకు మద్దతిచ్చిన జగన్, బొత్సలపై రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తీవ్ర విమర్శలు**

**పాడేరు,ఫిబ్రవరి1, ప్రభాతవార్త:**




అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలోని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో కిడారీ మాట్లాడుతూ, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వ్యక్తిగత దూషణలకు దిగడం రాష్ట్ర రాజకీయ సంస్కృతిని దిగజార్చే చర్య అని తీవ్రంగా ఖండించారు. అంబటి రాంబాబు చేసిన దూషణాత్మక వ్యాఖ్యలు ప్రజలు వినడానికి కూడా చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని, ప్రజా జీవితంలో ఉన్న నాయకులు ఇలాంటి భాష ఉపయోగించడం అస్సలు సమంజసం కాదని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలకు మద్దతు ఇవ్వడం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరియు శాసనసభ ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తప్పు సందేశం ఇస్తున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలు, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై చర్చించాల్సిన సమయంలో వ్యక్తిగత దూషణలను సమర్థించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా ఇలాంటి దూషణల రాజకీయాలు చేయడం వల్లే ప్రజలు తగిన తీర్పు ఇచ్చి కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి వైఖరి కొనసాగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మరింత కఠినంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాజకీయాల్లో మర్యాద, సంస్కారం, బాధ్యత ఉండాలని, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ఇలాంటి దూషణల రాజకీయాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే అసలు లక్ష్యంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, దారెలా సర్పంచ్ పాండు రంగ స్వామి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మాజీ సర్పంచ్ వాసుదేవ్, టీడీపీ నాయకులు త్రినాథ్, అచ్చిబాబు, మల్లేష్, రామారావు, తదితరులు ఉన్నారు.

## కూటమి పాలనలో గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యం..

**- రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీషాదేవి**

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి సంక్షేమాలతో పాటు సంస్కృతి సంప్రదాయాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరకు చలి ఉత్సవాలు ముగింపు రోజైన ఆదివారం రాష్ట్ర గిరిజన శాఖమంత్రి గుమ్మడి సంధ్యారాణితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి వారసత్వ సంపద లాంటిదన్నారు. అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఆర్ట్, క్రాఫ్ట్ ప్రదర్శన, ప్రముఖ పద్మాపురం గార్డెన్ వారు నిర్వహించిన పూల ప్రదర్శన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆసక్తికరంగా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరి గంగులయ్య, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఏ. ఎస్.దినేశ్ కుమార్, సంయుక్త కలెక్టర్ శ్రీ పూజ పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ మండల విభాగాల నూతన సారదులు వీరే..

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల వైస్సార్సీపీ వివిధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ రాష్ట్ర కమిటీ ఉత్వర్వులను జారీ చేసింది. రాజవొమ్మంగి మండల యువజన అధ్యక్షులుగా రాజవొమ్మంగి మండల కేంద్రానికి చెందిన నాగులపల్లి కుశరాజుకు నాలుగోసారి అవకాశం వచ్చింది. మహిళ విభాగం అధ్యక్షురాలుగా పప్పుల పైడమ్మ, మండల రైతు విభాగం ముప్పన సుదర్శన కుమార్, మండల బీసీ సెల్ మంతెన మునలయ్య, ఎస్సీ సెల్ ముల్లారపు ఏసుబాబు, ఎస్టీ సెల్ ఈక శ్రీను, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ గా మహమ్మద్ ఇమ్రాన్ బాయి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ బొడ్డు విజయ బాబు, స్టూడెంట్ వింగ్ నేతల విజయరాజు, పంచాయతీ వింగ్స్ సవిరాల చంద్రుదు(సర్పంచ్, గడుఒకుర్తి), ఆర్టిఐ వింగ్ కలువపల్లి రాంబాబు, గ్రీవెన్స్ సెల్ కూంద్రు అర్జున్, వాణిజ్య విభాగం మాదా మల్లికార్జునరావు, వీవర్స్ వింగ్ శేషగిరి, అంగన్వాడీ వింగ్ ఆవూరి రాజేశ్వరి, కల్చరల్ వింగ్ సుంద్రు లోవ లక్ష్మీ, సోషల్ మీడియా వింగ్ కొప్పిశెట్టి దుర్గ బాబు, దివ్యాంగుల విభాగం నూకరాజు, వాలంటీర్స్ వింగ్ జుర్రా బంగార్రాజు, ఐటీ వింగ్ సువర్ణ ప్రసాద్, ఇంటలెక్చువల్ ఫోరం కన్నబాబు, బూత్ కమిటీస్ అడపా కామేశ్వరరావు, పబ్లిసిటీ వింగ్ జుర్రా జాన్ బాబు, డాక్టర్స్ వింగ్ కంచిపెట్టి రాణి మహేశ్వరి, వైయస్సార్ టియుసి పల్లి రామకృష్ణలు నియమించబడ్డారు.

## ఐక్యతతోనే హక్కుల సాధ్యం..! ఏపీఎన్జీజీవో అధ్యక్షులు పాత్రుడు

**పాడేరు,ఫిబ్రవరి1, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీ ఎన్జీ జీవో సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం పాడేరు ఎన్జీవో హోం లో జిల్లా అధ్యక్షులు ఎల్ .ఆర్ .బి పాత్రుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు పాత్రుడు మాట్లాడుతూ ఏపీ ఎన్జీ జీవో సంఘానికి రాష్ట్రస్థాయిలో బలమైన నాయకత్వం తోనే అన్నింటినీ సాధించుకోవచ్చనీ ఆయన అన్నారు. త్వరలో జరగనున్న సంఘం రాష్ట్ర ఎన్నికలలో అధ్యక్ష కార్యదర్శులుగా విద్యాసాగర్,డి.వి. రమణ ప్యానల్ కు మద్దతునిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశామని జిల్లా అధ్యక్షులు పాత్రుడు అన్నారు. జిల్లా కార్యదర్శి ఎస్ .సంజీవ రాజు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ లో అల్లూరి సీతారామరాజు జిల్లాను జూన్ 2 లో చేర్చియున్నారనీ కావున ఉద్యోగులు మరియు స్థానిక యువత కోరికపై ఈ జిల్లాను జోన్ 1 లోనే కొనసాగించాలని అయన కోరారు. గిరిజన ప్రాంతంలో పనిచేస్తూ బదిలీ అయిన ఉద్యోగులకు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా రిలీవ్ చేయాలని ఆయన కోరారు. అలాగే గిరిజన ప్రాంతంలో వివిధ శాఖల పనితీరుపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా చేస్తున్నటువంటి సర్వే వల్ల వస్తున్నటువంటి నెగటివ్ రిపోర్టు ఆధారంగా ఉన్నతాధికారులు ఉద్యోగులపై తీసుకున్నటువంటి చర్యలు గురించి పునర్ సమీక్షించాలన్నారు. గిరిజన ప్రాంతంలో ప్రజల యొక్క అవగాహన మొబైల్ ఫోన్లో ఉపయోగంలో వారికి ఉన్న అవగాహన వంటి కారణాలు అన్నింటిని పరిగణలోకి తీసుకోవాలని కోరుతూ సంఘం తీర్మానించాలన్నారు. రాబోయే రోజులలో గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని ఉద్యోగ సంఘాలతో కలిసి ఉద్యోగుల సంక్షేమంపై వారి యొక్క హక్కుల సాధన కొరకు ఏపీ ఎన్జీ జీవో సంఘం ప్రయత్నం చేస్తుందని చింతపల్లి యూనిట్ అధ్యక్షులు బి.చిట్టిబాబు, అన్నారు. ఈ కార్యవర్గ సమావేశానికి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గుల్లేలి సింహాద్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్,కె. సుబ్రహ్మణ్యం,పాడేరు యూనిట్ అధ్యక్షులు, బి.చిట్టిబాబు, చింతపల్లి యూనిట్ అధ్యక్షులు, మజ్జి భద్రయ్య, అరకు యూనిట్ అధ్యక్షులు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు అన్న సమారాధన

**పాడేరు,ఫిబ్రవరి1, ప్రభాతవార్త**

పాడేరు శ్రీమోద కొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ,గబలంగి శంకర్రావు, కిల్లు చంద్రమోహన్, కొణతాల సతీష్, లకే రత్నబాయ్, పలాసి రమణమ్మ, కూర రాము , జంపరంగి సత్తిబాబు, మోద స్వరూప, అమ్మవారి సేవకులు సచివాలయ సిబ్బంది గొల్లూరి సదానంద్, తిరుపతి, సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంతో ఘనంగా అడవిరాజుల బాబు పండుగ

**అడ్డతీగల , ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



పైడిపుట్ట గ్రామంలో లక్ష్మీ గణపతి మోటార్ యూనియన్ ప్రెసిడెంట్ మాన్ శీను ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా అడవిరాజులబాబు పండుగ నిర్వహించినారు ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా డి.టి.ఓ ఆర్. రాజేష్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసినారు వివరాల్లోకి వెళితే కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం రమణయ్య పేట గ్రామంలో ముందుగా అడవిరాజులు ఆలయం వద్ద ఉత్సవాలు ప్రారంభమవుతాయి. మరుసటి రోజునుండి గిరిజన ప్రాంతంలో అడవిరాజులు బాబులు పండుగలను చేస్తారు. ప్రతీ ఇంటి వద్ద పసుపు, కుంకుమ, పళ్ళు, ఫలహారాలను వారు తెచ్చిన బుట్టల్లో వేసి పూజలను చేస్తారు. సాయంత్రం వరకూ ఇలా చేస్తారు. ఒక చెట్టు వద్ద పసుపు కుంకుమ జల్లి వెదురుతో బాణాలు చేసి అరటి పళ్ళు కొబ్బరికాయ, వండిన వంటకాలు నైవేద్యంగా పెట్టి మొక్కులను చెల్లించుకొని వారి వారి వాహనాలు ఎటువంటి ఆటంకాలు జరగకుండా ఉండాలని వాహనదారులు దేవున్ని కోరుకుంటారు అలాగనే గిరిజన గ్రామాల్లో అడవి రాజులుబాబు పండక్కి ఒక ప్రాముఖ్యత ఉంది ప్రతీ రైతు వారి పొలాల్లో అడవి రాజులు పండుగలను చేసుకొంటారు. గిరిజన ఆచార పండుగల్లో అడవిరాజులు పండుగ ప్రధానంగా చెప్పవచ్చు. పండుగ లో పురుషులు మాత్రమే పాల్గొంటారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈనెల నాలుగున గిరిజన ఉద్యోగుల సంఘం మండల బాడీ ఎన్నికలు

**ముంచంగిపుట్టు, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల గిరిజన ఉద్యోగుల సంఘం మండల బాడీ ఎన్నికలు జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా బాడీ ఆదేశాల మేరకు ఈనెల ఫిబ్రవరి 4వ తారీఖు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు మండల కేంద్రంలో గల ఆదివాసీ విద్యా ఫౌండేషన్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామని గిరిజన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. మాలయ్య,మరియు గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ అన్ని శాఖల గిరిజన ఉద్యోగులు అంతా తప్పకుండా హాజరుకావాలని వారు కోరారు.

## గంజాయి మహమ్మారి నుండి యువతను కాపాడుకుందాం

**అడ్డతీగల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



యువత భవిష్యత్తును చిదిమేస్తున్న గంజాయి మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) పిలుపునిచ్చింది. యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా, ఆదివారం అడ్డతీగల మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల మరియు ఏపీ టీ డబ్ల్యూ ఆర్ పాఠశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. మత్తుకు బానిసైతే భవిష్యత్తు అంధకారం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. గాంధీ రెడ్డి, కె.వి. రాఘవులు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ విలువైన ఆరోగ్యాన్ని, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఆరోగ్యం పాడు చేసుకోవడమే కాకుండా, మత్తులో పడి సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారని వారు హెచ్చరించారు. గంజాయి, మద్యపానం వంటి దుర్వ్యసనాలను తరిమికొట్టే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది అని విద్యార్థులు తమ స్నేహితులకు, గ్రామాల్లోని యువతకు గంజాయి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి అని వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన, నేరరహిత సమాజం సాధ్యమవుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల నేతలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తి గుల్లు ఏక్‌నాథ్‌కు వైఎస్సార్సీపీ యువజన అధ్యక్ష బాధ్యత



రామభద్రపురం,ప్రభాతవార్త

విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవర్గం పరిధిలోని రామభద్రపురం మండలంలో వైఎస్సార్సీపీ పార్టీ యువజన అధ్యక్షుడిగా పత్తి గుల్లు ఏక్‌నాథ్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం నుంచి అధికారిక ఆదేశాలు వెలువడ్డాయి. పార్టీ బలోపేతం, యువతను సంఘటితం చేయాలనే ఉద్దేశంతో ఈ నియామకం చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పత్తి గుల్లు ఏక్‌నాథ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా పార్టీ అధ్యక్షుడు చిన్న శ్రీను, స్థానిక మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడి ప్రోత్సాహం, మార్గదర్శకత్వం వల్లే ఈ అవకాశం లభించిందని పేర్కొన్నారు.భవిష్యత్తులో పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను యువతలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, మండలంలో వైఎస్సార్సీపీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తానని ఏక్‌నాథ్ తెలిపారు. మండలంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## ముగిసిన తోటపల్లి కళ్యాణ మహోత్సవములు



గరుగుబిల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు శ్రీ కోదండ రామ స్వామి వారి దేవస్థానములు-తోటపల్లి గ్రామం ఘనముగా ముగిసిన శ్రీ స్వామి వార వార్షిక కళ్యాణ మహోత్సవములు. శ్రీ స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవములలో భాగముగా శ్రీ స్వామి వారికి పవిత్ర నాగావళి నది యందు అశేష భక్త జనంతో శ్రీ చక్ర తీర్థ స్నానం నిర్వహించారు. ముందుగా శ్రీ స్వామి వారికి విశేష హోమములు నిర్వహించబడింది.. తదుపరి శ్రీ స్వామి వారి తిరువీధి మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది.. తదుపరి అశేష భక్త జన కోలాహలం మధ్య శ్రీ స్వామి వారికి శ్రీ చక్ర తీర్థ స్నానం అత్యంత ఘనముగా నిర్వహించబడింది. భక్తులకు ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమం టి.టి.డి.యస్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది..శ్రీ స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవములు ఇంత ఘనముగా నిర్వహించడానికి సహకరించిన వారందరికి పత్రికా ప్రకటన ద్వారా కృతజ్ఞతలు చైర్మన్ ఎం ఫకీర్ నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి బి శ్రీనివాసరావు, ధర్మ కర్తల మండల సభ్యులు తెలిపారు.

## తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



గరుగుబిల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గరుగుబిల్లి మండలంలో రెండవ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మాఘ శుద్ధ భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ మహోత్సవ కార్యక్రమానికి కురుపాం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తమ దంపతులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణాన్ని కన్నుల పండుగగా వీక్షించిన ఎమ్మెల్యే భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఎమ్మెల్యే గారు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ అంబటి రాంబాబు, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనంజయరావు గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పల వెలమ డైరెక్టర్ అక్కెన మధుసూదన్ రావు, గరుగుబిల్లి మండల కన్వీనర్ మరడాన నారాయణ స్వామి పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే అశేష భక్తజన వాహిని పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పుణ్యఫలం పొందారు.

## 10వ తరగతి ఫలితాల్లో శత శాతం సాధించాలి.. హెచ్, డబ్ల్యు ఓ. సత్యనారాయణ

చీపురుపల్లి ఫిబ్రవరి 1 ప్రభాత వార్త



వసతి గృహములో 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులు రానున్న పరీక్షల్లో శత శాతం ఫలితాలను సాధించాలని చీపురుపల్లి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఆర్ సత్యనారాయణ కోరారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వసతి గృహ ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులతో మాట్లాడుతూ వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థుల బాగోగులపైన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడించారు. అదేవిధంగా అమలు జరుగుతున్న మెనూపైన కూడా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. వసతి గృహంలో ప్రత్యేక తరగతులను నిర్వహించి 10వ తరగతి ఫలితాల కొరకు కృషి జరుపుతున్నామన్నారు. వసత గృహ అభివృద్ధి పనుల పైన విద్యార్థులు తల్లిదండ్రులకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన కోరారు. విద్యార్థుల భద్రత దృశ్య వసతి గృహం ప్రాంగణం చుట్టూ అధికారుల ఆదేశాలతో ప్రహరీ గోడను కూడా నిర్మించడం జరిగిందని ఆయన వివరించారు అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు వసతి గృహ సిబ్బందిపాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీల్లో రోష్ణకు ద్వితీయ బహుమతి

నెల్లిమర్ల, ఫిబ్రవరీ 1 ప్రభాతవార్త



విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీల్లో నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట గ్రామానికి చెందిన తాలాడ రోష్ణ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి సాధించింది. పోటీల ముగింపు కార్యక్రమంలో ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్ డా. కృష్ణారెడ్డి చేతుల మీదుగా రోష్ణ, తన తండ్రి తాలాడ సత్యనారాయణతో కలిసి అవార్డ్‌ను, ప్రశంస పత్రాన్ని స్వీకరించింది. మండలంలోని సతివాడ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న రోష్ణ మండల జిల్లా స్థాయి స్పెల్ బి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఆ పోటీల్లోనూ రాణించింది. రాష్ట్రస్థాయి బహుమతిని సాధించిన రోష్ణకు గ్రామ పెద్దలు నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, ఏఎంసి డైరెక్టర్ ఎం. ఎం. నాయుడు, కౌన్సిలర్ ఆవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, నల్లి శ్రీను తుమ్మ నారాయణమూర్తి, టిడిపి, జనసేన, వైసిపి నాయకులు వివిధ స్వచ్ఛంద సంస్థలు, సతివాడ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మలత, యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాదరావు,ప్రధాన కార్యదర్శి పి.వెంకటరమణ, ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్రామ కమిటీల ఏర్పాటు కోసం రచ్చబండ కార్యక్రమం..మాజీ ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట,ఫిబ్రవరి1,ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు గ్రామ కమిటీల ఏర్పాటు కోసం రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైసీపీ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. ఆదివారం ఎస్.కోటలోని సచివాలయం-3 పరిధిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం వలన ప్రజల యొక్క సమస్యలు తెలుస్తాయని ఆయన తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 20నెలలు కావస్తున్నా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని ఎన్నికల్లో లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మోసగించారని ఆయన ఆరోపించారు.అనంతరం గ్రామ కమిటీలను అలాగే గ్రామ అనుబంధ కమీటీల నియమాలను కార్యకర్తలు,ప్రజలు చేతులు ఎత్తే పద్ధతి ద్వారా కమిటీలు నియమించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మీ, రాష్ట్ర మాజీ ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు,వైస్ ఎంపీపీ పి.వెంకటరమణ, మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు ఎం.కుమార్,నాయకులు జగదీష్, అప్పారావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు అంబటి రాంబాబు పతనానికి నాంది

### టిడిపి జిల్లా మహిళా అధ్యక్షరాలు సువ్వాడ వనజాక్షి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అంబటి రాంబాబు పతనానికి నాంది అని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి వ్యాఖ్యానించారు. నెల్లిమర్లలో ఆమె ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మాజీమంత్రి అంబటి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని, కానీ మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి ఉపయోగించిన భాష అత్యంత హేయమైనదని వనజాక్షి పేర్కొన్నారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి "బూతు పురాణం" అందుకోవడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని అన్నారు..అంబటి రాంబాబు వాడిన పదజాలం కేవలం రాజకీయ విమర్శ మాత్రమే కాదని, అది వ్యక్తిగత దూషణ అసభ్యతతో, సంస్కారహీనమైన భాషతో కూడుకున్నదని వనజాక్షి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తెలుగు రాజకీయ సంస్కృతిని దిగజార్చేలా ఉందన్నారు.ముఖ్యమంత్రి అనే వ్యక్తి ఒక పార్టీకి మాత్రమే కాకుండా, రాష్ట్రం మొత్తానికి ప్రతినిధి అని. అటువంటి గౌరవమైన పదవిలో ఉన్న వ్యక్తిపై బహిరంగంగా బూతులు మాట్లాడటం వ్యవస్థలను అగౌరవపరచడమేనని పేర్కొన్నారు. అంబటి కి అధికార మదం ఇంకా దిగినట్టు లేదని ఆమె విమర్శించారు. ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పినా వారే అధికారంలో ఉన్నారేమో అనే విధంగా కొందరు వైసీపీ నేతలు ఇంకా ప్రవర్తిస్తూ ఉన్నారని వనజాక్షి ఆరోపించారు .ప్రజల మధ్య విద్వేషాలను ప్రేరేపించేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసభ్య పదజాలంతో మాట్లాడటం చట్టరీత్యా నేరమన్నారు. సమాజంలో ఇలాంటి ధోరణిని అరికట్టాలంటే, ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సూచించారు.రాజకీయ నాయకులు మాట్లాడే ప్రతి మాట సమాజంపై ప్రభావం చూపుతుందన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా, భాషలో హుందాతనం పాటించడం కనీస ధర్మమని ఈ విషయం అంబటి రాంబాబు తెలుసుకోవాలని ఆమె హితవు పలికారు.

## అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకో



పార్వతీపురం, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:

సంబరాల రాంబాబు.. ఆంబోతు రాంబాబు.. నీ పని సరి అంటూ వైసీపీ నేత అంబటి రాంబాబు తీరు పై స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత నీచమైనవని మండిపడ్డరు. చంద్రబాబు అంటేనే రాష్ట్ర ప్రజల గౌరవానికి, హుందాతనానికి ప్రతీక అని అన్నారు. అయనపై అవాకులు చావాకులు పేలితే సహించేది లేదని అన్నారు. పాలన అంటే ఆంబోతులా గెంతులేయడం కాదు ప్రజలకు సేవ చేయాలని తెలుసుకోవాలని అన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే రాజకీయ భవిష్యత్ ఉండదుని హెచ్చరించారు. అంబటి రాంబాబు చంద్రబాబు చరిత్ర తెలుసుకుని మాట్లాడలని హితవు పలికారు. మా మంచితనాన్ని అలుసుగా తీసుకొని మీరు రెచ్చిపోయి ఇంట్లో దాక్కొని మాట్లాడటం సరికాదని అన్నారు. గూండా రాజకీయాలు చేసింది మీ వైసిపియే అని అన్నారు. ప్రజల రక్షణ తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశమని అన్నారు. ప్రజాసంక్షేమం ఎంత ముఖ్యమో శాంతి భద్రతలు పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని ముఖ్యమంత్రి ఈ విషయం లో నిబద్ధతతో వున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని అడ్డుకుంటామంటే మా నాయకులు, కార్యకర్తల విశ్వరూపం చూస్తారని హెచ్చరించారు. రాజకీయాల్లో విమర్శలుంటాయి కానీ బూతులు వుండకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు డీవీఎల్ విద్యార్థి..

శృంగవరపుకోట,జనవరి1, ప్రభాతవార్త..



రాష్ట్ర స్థాయి పారా సిట్టింగ్ వాలీబాల్ పోటీలకు మండలంలోని భవానీ నగర్ లో డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎ.లోకేష్ ఎంపికయ్యాడు.ఇటీవల జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ స్టేడియంలో జరిగిన ఎంపిక పోటీల్లో లోకేష్ మంచి ప్రతిభను కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు.ఈనెల 7,8,9 తేదీల్లో విశాఖలో జరగనున్న రాష్ట్ర స్థాయి పారా సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో లోకేష్ పాల్గొననున్నాడు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన లోకేష్ కు స్కూల్ యాజమాన్యం డాక్టర్ పి.వరలక్ష్మి, రాజేంద్రప్రసాద్,స్కూల్ ప్రిన్సిపాల్ జానకీ దేవి,స్కూల్ వ్యాయమ ఉపాధ్యాయులు జి.రాము,పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పై అసభ్య వ్యాఖ్యలను ఖండించిన విప్ జగదీశ్వరి



కురుపాం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అసభ్య, అవమానకర వ్యాఖ్యలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ప్రపంచం మొత్తం గౌరవించే నాయకుడు, భారతదేశంలోనే అత్యంత సీనియర్ రాజకీయ నాయకులలో ఒకరైన నారా చంద్రబాబు నాయుడు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్న ఈ తరుణంలో, వైఎస్ఆర్పిపి పార్టీకి చెందిన కొందరు నాయకుల ముఖ్యంగా అంబటి రాంబాబు అసభ్య పదజాలంతో, సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడడం అత్యంత దురదృష్టకరమని ఆమె అన్నారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు సమాజంలో విభేదాలను పెంచడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు, శాంతిభద్రతలకు తీవ్ర హానిని కలిగిస్తాయని హెచ్చరించారు. ప్రజాజీవితంలో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కాబట్టి, ముఖ్యమంత్రి పై అసభ్య వ్యాఖ్యలు చేసిన సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ డిమాండ్ చేశారు.

## పాచిపెంట జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం సస్పెన్షన్ : డిప్యూటీ డీ.ఈ.వో రాజకుమార్ వెల్లడి

పాచిపెంట,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి పి బ్రహ్మాజీరావు ఆకస్మికంగా సందర్శించారు. పాఠ శాలలో అవకతవకలు, విధుల పట్ల నిర్లక్ష్యం గుర్తించి ఆ మేరకు స్థానిక హైస్కూల్ హెచ్ఎంబి ఈశ్వరరావును జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు సస్పెండ్ చేసినట్లు డిప్యూటీ డీఈవో రాజకుమార్ శర్వాణి ద్వారా ప్రభాత వార్తకి తెలియజేశారు. తనిఖీ సమయంలో క్రిందిఅమలవుతున్న ప్రతిష్టాత్మక ముస్తాబు కార్యక్రమం పాఠశాలలో సక్రమంగా అమలు కాకపోవడం పాఠశాల ముస్తాబు, తరగతి గదుల శుభ్రత, ఆకర్షణీయతపై ఉన్నతాధికారులు సూచనలను పాటించక పోవడం, తరగతి గదుల్లో ఉపయోగించదగిన పాత ఫర్నిచర్‌ను బయటకు వేసి నిరుపయోగంగా చేయడం వలన ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగంమరుగుదొడ్లు సరిగా నిర్వహించకపోవడం వలన దుర్గంధం వెలువడి, విద్యార్థుల ఆరోగ్యానికి హానికరమైన పరిస్థితి ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్వహణకు అవసరమైన సామగ్రిని సరఫరా చేసినప్పటికీ, వాటిని వినియోగించకుండా నిర్లక్ష్యంగా,పాఠశాల ఆవరణ మొత్తం ఎండిన ఆకులతో కనిపించడం పలు అంశాలు అలాగే 2023-24 సంవత్సరంలో సరఫరా చేసిన ఐఎఫ్‌బీలు ఉప యోగించకుండా పలు అంశాలను జిల్లా విద్యాశాఖ అధికారి గుర్తించారని, హెచ్ఎం పై దర్యాప్తు అయ్యేవరకు తాత్కాలికంగా హెచ్ఎంను సస్పెన్షన్ చేసినట్లు ఆదేశాలు జారీ అయ్యావని డిప్యూటీ డీఈవో తెలిపారు.

## కాపునేతలను అంతమొందించడమే చంద్రబాబు లక్ష్యం.. వైసిపి జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి

చీపురుపల్లి ఫిబ్రవరి 1ప్రభాత వార్త



రాష్ట్రంలో కాపు నేతలను అంతం అందించడమే ప్రధాన లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పరిపాలన కొనసాగిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు అన్నారు. ఆదివారం చీపురుపల్లి పార్టీ కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, లోకేష్ సూచనలు ప్రకారమే మాజీ మంత్రి కాపునేత అంబటి రాంబాబు మీద హత్యాప్రయత్నం, జరిగిందని అన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే వారిని రెడ్బుక్ రాజ్యాంగంతో అంతమొందించడానికి ప్రణాళికలు చేసుకున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆటవిక పాలన నడుస్తుందని ఆయన ఆరోపించారు. బీహార్ రాష్ట్రం కంటే దారుణంగా దాడులు జరపడం సబబు కాదన్నారు. ప్రతిపక్ష నాయకుల మీద హత్యాయత్నాలు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ కూటమి పాలకులు పరిపాలన కొనసాగించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి పాలకుల భయానక పాలన కారణంగా ప్రజలు రోడ్ల పైన తిరగడానికి భయపడుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపైన కూటమి పాలకులు కక్షగట్టి మరి దాడులు జరుపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంస పాలన పట్ల ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని ఆయన కోరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్ధన్, ఎంవిఎస్ఎన్ రాజు, గవిడి సురేష్, ప్రభాత్ కుమార్, రాంకీ, పాల్గొన్నారు.

## శ్రీరాం పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గరివిడి ఫిబ్రవరి,1 ప్రభాత వార్త



నలభై ఏళ్ల క్రితం కలసి చదువుకున్న వారంతా తాము విద్యాబ్యాసం చేసిన చదువుల తల్లి బడి ఒడిలో ఒడిగిపోయారు . ఒకరిని ఒకరు కలుసుకొని ఆనంద పరవశులయ్యారు. అప్యాయతలు పంచుకొని కొత్త అనుభూతులను పొందారు. ఏరా, ఏమే అంటూ వారు పలుకరించుకొని తమ పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. తాము చదివిన బడి ప్రాంగణాన్ని చూసి పులకించి పోయారు. 1985 వ సంవత్సరంలో శ్రీరాం ఉన్నత పాఠశాల లో విద్యాభ్యాసం చేసిన 110 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం అదే వేదికగా కలుసుకొని గత మధురస్మృతులను నెమరువేసుకున్నారు. ఆట పాటలతో ఆనందాన్ని పొందారు. అప్యాయతలు పంచుకొని పరవశించి పోయారు. పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక లో ఉప్పు శ్రీను,వాకాడ శ్రీను, కంబాల శివ, రాంభట్ల జ్యోతి, బొంతా శ్రీను, ఆదినారాయణ, పక్కి శ్రీను,అల్లం కనకేశ్వర రావు, బుద్ధరాజు, వాసు, రాజప్పడు పూర్వ విద్యార్థులు కలసుకొని ఆనందాన్ని పంచుకున్నారు.

## నిర్మలమ్మది ప్రజల బడ్జెట్.. జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త ప్రతినిధి



ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి సముచిత స్థానం కల్పించారన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసింద న్నారు. జాతీయ సౌభాగ్యానికి ఈ బడ్జెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 3,300 కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించడం హర్షణీయమన్నారు. రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విదానానికి ఈ బడ్జెట్ మరింత సహకరించేలా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంఎస్ఎంఈలపై ఎక్కువగా దృష్టి సారించిందని, వీటిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మహిళలు, రైతులు, యువత సాధికారిత సాధించేలా బడ్జెట్ ఉందన్నారు. 2047 వికసిత్ భారత్ దెవలప్డ్ ఎకానమీగా మారేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. పర్యాటకానికి, హాస్పిటాలిటికి కూడా ప్రాధాన్యం ఇచ్చారని, మన రాష్ట్రంలో అరకులో టూరిజం పెరగడానికి ఇది దోహదం చేస్తుందని అన్నారు. కొబ్బరి, జీడి, కోకో, చందనం లాంటి పంటలకు ఊతమిచ్చేలా చర్యలు ఉన్నాయన్నారు. డేటా సెంటర్లకు పన్ను మినహాయింపులు 2047 వరకూ పెట్టారని తెలిపారు. దీని వల్ల పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## అంబటి వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యం సిగ్గుపడుతుంది.. ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారురాజు

భోగాపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై వైసీపీ నాయకుడు, మాజీమంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు తీవ్రంగా ఖండించారు. మండలంలోని పోలిపల్లి గ్రామంలో తన స్వగృహం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బంగార్రాజు మాట్లాడుతూ " ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అంబటి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యం సిగ్గు పడేలా ఉందన్నారు.ఎగ్గ సిగ్గులు వదిలి దుర్భాషలతో ఒక మహానేతని నోరు పారేసుకోవడం ప్రపంచం సిగ్గుపడేటట్లు ఉన్నాయన్నారు. ఆయన వ్యాఖ్యలను బట్టి అంబటి రాంబాబును రాష్ట్రము నుండి తరిమి కొట్టాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు. స్వంత కుటుంబీకులు సైతం అంబటి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తున్న పరిస్థితి ఉందని బంగార్రాజు వివరించారు. క్రమశిక్షణతో కూడిన వ్యక్తి, పాలనాదక్షుడు అయిన చంద్రబాబునాయుడు ఎప్పుడు ఇటు వంటి మాటలు మాట్లాడలేదని అన్నారు. గతంలో వైసిపి ఆదినాయకుడిని సైకో అన్నందుకే మావాళ్ళకి కోపం రాదా అని అప్పట్లో వైసీపీ శ్రేణులు విరుచుకుపడ్డారని, మరి ఇప్పుడు తమ నాయకుడు చంద్రబాబును నీచంగా నీతిమాలిన మాటలు మాట్లాడినందుకు కోపం రాకుండా ఉంటుందా" అని బంగారు రాజు ప్రశ్నించారు.

## పేదలకు చీరలు, నిత్యావసర సరుకులు పంపిణీ

గజపతినగరం, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



మండలంలోని ఎం.గుమడాశీ గ్రామంలో విజయనగరానికి చెందిన అమ్మ సేవా సొసైటీ ఆధ్వర్యంలో 80 మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు, చీరలు ఆదివారం పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షులు ఎన్. ఝాన్సీ లక్ష్మీబాయి చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎన్.సాంబశివరావు, సీతా మహాలక్ష్మి, సూర్యనారాయణ మాస్టర్, పాల్గొన్నారు.

## రహదారి సమస్యను పరిష్కరించాలని రైల్వే డిఆర్ఎమ్‌కు వినతి పత్రం...



కొత్తవలస ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధిలో సాయి నగర్ కాలనీ రైల్వే కాలనీ కు ఆనుకొని ఉన్నందున దశాబ్దాలుగా రైల్వే స్థలం గుండా రాకపోకలు సాగిస్తున్నారు ఈ కాలనీవాసులకు మరో ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడం రైల్వే కాలనీ రాకపోకలు సాగిస్తున్నారు. శనివారం అకస్మాత్తుగా రైల్వే అధికారులు రహదారిని మూసి వేసేందుకు ప్రయత్నించడంతో కాలనీవాసులు మాకు ప్రత్యామ్నాయ మార్గం లేదని రహదారిని మూసి వేయొద్దని అభ్యర్థిం చడంతో పై అధికారుల ఆదేశాల ప్రకారంగా మేము పనులు చేస్తున్నామని చెప్పడంతో ఆదివారం ఉదయం కొత్తవలస పర్యటనకు వచ్చిన డిఆర్ఎంకు సాయి నగర్ కాలనీ వాసులు పిడబ్ల్యూఐ కార్యాలయంలో కలిసి రహదారి సమస్య పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు ఇదే సమస్యపై 2017లో అప్పటి విశాఖ పార్లమెంట్ ఎంపీ కంభంపాటి హరిబాబు శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి రైల్వే అధికారులతో చర్చించి రహదారి సమస్య లేకుండా అప్పుడు పరిష్కరించిన మళ్లీ రైల్వే అధికారులు ఇప్పుడు తోవల మోసివేస్తామనడంతో సాయి నగర్ రహదారి సమస్య లేకుండా చూడాలని రైల్వే అధికారులకు వినతి పత్రం ఇచ్చారు

## రాష్ట్రంలో అరాచక పాలన

### మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య విమర్శ అంబటి" పై దాడి అమానుషం

గజపతినగరం, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతుందని మాజీ శాసనసభ్యులు, వైకాపా నేత బొత్స అప్పల నరస య్య విమర్శించారు. ఆదివారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ, ప్రశ్నించే గొంతుకని ఈ ప్రభుత్వం నొక్కేస్తుందని అన్నారు. అంబటి రాంబాబు పై దాడి అమానుష చర్యని పేర్కొన్నారు. అంబటి ఇంటి పై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ,రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేశారు. సిబిఐ ఎంక్వయిరీలో తిరుపతి లడ్డూలో కల్తీ జరగలేదని తేలడంతో టిడిపి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఆ అక్కసుతోనే వైకాపా నాయకులు పై దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు .ప్రజల్లో రోజురోజుకు కూటమి పాలన పట్ల వ్యతిరేకత ఎక్కువవుతుందన్నారు. ఇది తెలిసి డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా అరాచకాలు, అలజడులు రాష్ట్రంలో సృష్టిస్తున్నారని అన్నారు. అధికారశీ కోసం చంద్రబాబు నాయుడు ఏమైనా చేస్తాడని, ఎంతకైనా తెగిస్తాడని విమర్శించారు. ఈ దాడులపై సమగ్ర కార్యాచరణ పై తమ పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు. గవర్నర్‌ను కలిసి రాష్ట్ర పరిస్థితలపై నివేదిక ఇస్తామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాల్సిన పరిస్థితిలను వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు , సర్పంచ్ కె. పైడుపునాయుడు, ఉజ్జూరు శ్రీను, కర్రి లక్ష్మణ, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేత కల్లేపల్లి



లక్కవరపుకోట-ఫిబ్రవరి-1(ప్రభాతవార్త

మండలంలోని కల్లేపల్లి గ్రామంలో శ్రీ సదానందేశ్వర విజయకేశవ అభయ ఆంజనేయ స్వామివార్ల తీర్థమహోత్సవం సందర్భంగా పదిరోజులు పాటు నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కల్లేపల్లి నిలిచింది. మొత్తం 35 టీములు పాల్గొంటే అందులో మొదటి స్థానం కల్లేపల్లి,ద్వితీయ స్థానం కరిచిన్నయ్యపాలెం, మూడువ స్థానం కొత్తూరు జట్లు సంపాదించాయి. విజేతలకు నిర్వాహక కమిటీ పదివేలు, ఐదువేలు, మూడువేలు చప్పున నగదు బహుమతి అందజేసారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : ఏపిటీఎఫ్ నాయకులు

లక్క వరపు కోట ఫిబ్రవరి 1) ప్రభాత వార్త



రాష్ట్రములోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపిటీఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం వారు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలం నాయకులు ప్రతి పాఠశాలను సందర్శించి సహచర ఉపాధ్యులకు యూనియన్ కెలండర్ అందించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పి ఆర్ సి కమిటీ వేయాలి ఆని జడ్పీ పి ఎఫ్ ఖాతాలను ఆన్‌లైన్‌లో ఉంచాలి ఆని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం కోసం కృషి చేయాలి ఆని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసరావు మండల బాధ్యులు పెంటపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని నెల్లిమర్ల ఎస్సై బి గణేష్ సూచించారు. మండలంలోని బొప్పడం గ్రామంలోని బీసీ సంక్షేమ వసతి గృహాన్ని ఎస్ఐ గణేష్ ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులను వారికి హాస్టల్లో అందించే ఆహారం, ఇతర సౌకర్యాలు గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశలో చక్కగా చదువుకొని వారి తల్లిదం డ్రులు కలలను నెరవేర్చాలని, ప్రధానంగా సెల్‌ఫోన్‌కు బానిస కాకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలియపరిచారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు జోలికి ఎట్టి పరిస్థితులను వెళ్లకూడదని,హాస్టల్ నుంచి ఊళ్ళకి వెళ్ళేటప్పుడు లైసెన్స్ లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని ఆయన హెచ్చరించారు.

## కార్యకర్తలే వైకాపా బలం

గరివిడి ఫిబ్రవరి,1 ప్రభాత వార్త



కార్యకర్తలే వైకాపా బలం అని గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు అన్నారు. ఆదివారం మండలంలోని రేగటి అగ్రహారంలో నిర్వహించిన వైకాపా గ్రామ,అనుబంధ కమిటీలు ఏర్పాటు సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న మీసాల మాట్లాడుతూ పార్టీ కి కార్యకర్తలు వెన్నుదన్ను అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు గుడివాడ వెంకట శ్రీరాములు నాయుడు, డాక్టర్ బొత్స అనూష, యడ్ల అప్పారావు, కడుముల రాంబాబు, కొనిసి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ అర్జీలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చు

### జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

వీరఘట్టం, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్‌లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

## రాజాం ఎఎంసి వైస్ చైర్మన్ లచ్చుభుక్త ధనలక్ష్మి, కృష్ణమూర్తి

### అంబటి రాంబాబు వ్యాఖ్యలు సిగ్గుచేటు - బేషరతుగా క్షమాపణ చెప్పాల్సిందే...

రాజాం, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు ఆయన సంస్కారహీనతకు పరాకాష్ఠ. ఒక బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి, వీధి రౌడీ కంటే హీనంగా మాట్లాడటం అత్యంత హేయం. విజనరీపై విమర్శలా?: నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగి, ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉన్న చంద్రబాబుపై ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలు చేయడం సూర్యుడిపై ఉమ్మివేయడమే. గత ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పినా, వైసిపి నాయకుల డీఎన్ఏలో ఉన్న "బూతుల సంస్కృతి" మారలేదని నేటి ఘటన నిరూపిస్తోంది. మా కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని చూసి తట్టుకోలేక, ప్రజల దృష్టి మరల్చడానికే అంబటి ఇలాంటి నీచమైన విమర్శలకు దిగుతున్నారు. అంబటి రాంబాబు, ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో, ప్రజా ఆగ్రహాన్ని మీరు చవిచూడాల్సి వస్తుంది. పోలీసు శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని దూషించినందుకు సుమోటోగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని రాజాం నియోజకవర్గ ఎఎంసి వైస్ చైర్మన్, మహిళా అధ్యక్షురాలు లచ్చుభుక్త ధనలక్ష్మి, కృష్ణమూర్తి అన్నారు.

## సొండిపూడి స్మశానవాటికకు, బోర్ వెల్ మంజూరు :

పలాస /మందస, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త



సొండిపూడి గ్రామ ఎస్.సి స్మశానవాటిక లో ఈ రోజు సర్పంచ్ శ్రీ నళిని శ్రీనివాస్ మరియు టీడీపీ అధ్యక్షులు మిష్క గణపతి, కన్వీనర్ బుసకల మురళీ గారు, టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు అవగానా ఈశ్వర్ రావు, మిష్క మోహన్, యానాది వాసు, రంజిత్, గ్రామ పెద్దలు,గ్రామ యువత... తదితరులు సమక్షంలో శుభ్రం చేయటం జరిగింది, మరియు బోర్ వెల్ ను కూడా మంజూరు చేసారు, వారందరికీ సొండిపూడి అంబేద్కర్ యువజన అభ్యుదయ కమిటీ సొసైటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఈ ఈ మెరిట్ టెస్ట్‌లో మెరిసిన బైపల్లి రణదీప్

సోంపేట ఫిబ్రవరి 01 ప్రభాతవార్త




ఈ ఈ మెరిట్ టెస్ట్ -2026 పోటీ పరీక్షల్లో శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం ఎర్రముక్కం ఉన్నత పాఠశాలకు చెందిన బైపల్లి రణదీప్‌కు తృతీయ బహుమతి లభించింది. ఫిబ్రవరి 1 విజయవాడలోని విబి విజ్ఞాన వేదికలో జరిగిన రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో బైపల్లి రణదీప్ గుంటూరు అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అమిటి. హనుమంతురావు చేతుల మీదగా అవార్డులు స్వీకరించారు. విద్యార్థి తండ్రి బైపల్లి మురళి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఓపెన్ విధానంలో జరిగిన ఈ పోటీ పరీక్షలో నెగ్గి బహుమతి పొందడం ఎంతో ఆనందంగా ఉందని మరిన్ని విజయాలు సాధించేందుకు విద్యార్థుల్లో ప్రేరణ కల్పించారని అవార్డుల కమిటీని కొనియాడారు. సదరు విద్యార్థి తల్లిదండ్రులు ఇద్దరు ఉపాధ్యాయులు కావడం కోసమెరుపు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలోచీఫ్ గెస్ట్ లు అమిటి హనుమంత, అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గుంటూరు మరియు జేఎన్టీయూ కాకినాడ వైస్ ఛాన్సర్ ఎస్ఆర్కెవి ప్రసాద్ పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావం గుర్తింపునిస్తుంది : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

కవిటి ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



విధి నిర్వహణలో అంకితభావం గుర్తింపునిస్తుందని ప్రభుత్వ విప్ డాక్టర్ బంధాల అశోక్ అన్నారు. శనివారం నాడు పదవీ విరమణ పొందిన తాసిల్దార్ బెహరా మురళీమోహన్‌ను ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్పు బెందాళం అశోక్ తో పాటు పలువురు తాసిల్దార్ మురళీమోహన్ ను ఘనంగా సన్మానించే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మురళీమోహన్రావు విధుల్లో అంకితభావంతో పనిచేసే కవిటి మండలంలో అందరి మన్ననలు పొందారని అన్నారు. అయినా పదవీకాలంలో మండలంలో ఉన్న ఉద్యోగులతో బేధాభిప్రాయాలు లేకుండా హెచ్చుతగ్గులు లేకుండా అందరినీ సమాన దృష్టితో చూస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు నేడు పదవి విరమణ పొందుతున్న మురళీమోహన్ ప్రజాసేవకు అంకితమై ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జి వెంకటేష్ మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్ ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్ పిఎసిఎస్ అధ్యక్షులు బాస్ దేవ్ ప్రధాన్, ఇన్చార్జి తాసిల్దార్ కృష్ణమూర్తి , ఐషు ఎస్సై రవివర్మ,ఆర్ఐ లోకనాథం, సీనియర్ అసిస్టెంట్ రమణమూర్తి, ఉషోదయ అధ్యక్షులు ఆ రంగి కృష్ణారావు మాజీ సర్పంచ్ ఆరంగి మధు ఉపాధ్యక్షులు బెందాళం చక్రి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, కార్యదర్శి పల్లాయి రుద్రయ్య , మాజీ అధ్యక్షులు అరంగి త్రివిక్రమ రావు, పుల్లయ్య లక్ష్మణమూర్తి,రైల్వే నెంబర్ శ్రీనివాసరావులో ఎంపీటీసీ సంతోష్ పట్నాయక్ లతోపాటు పలువురు వీఆర్వోలు రెవిన్యూ సిబ్బంది పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనముగా లక్ష్మీ నరసింహ స్వామి 63వ వార్షికోత్సవం

జలుమూరు, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



మండలంలోని చిన్నదుగాం గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి వారి 63వ వార్షిక కళ్యాణ (జాతర) మహోత్సవం ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని, పురోహితులు వారి పేరు మీదుగా గోత్రనామాలు చదివి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం ఈ ఐదు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలాకి, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు బైరి భాస్కరరావు, దుంగ స్వామిబాబు, సర్పంచి పీస పద్మావతి, గుండ మన్మధరావు, తర్ర పార్థివరా వు, గుండ రామకృష్ణారావు, గుండ సిమ్మన్న, సురపు సింహాచలం, కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీధిలో 9వ గ్రామీణ యూత్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణ

సీతంపేట ఫిబ్రవరి1 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, శ్రీ శ్రీ శ్రీ మీటదుర్గ సహిత మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణం 9వ గ్రామీణ యూత్ ఫెస్టివల్ పోస్టర్ను ఆదివారం సిధిలో ఆవిష్కరించారు. ఫిబ్రవరి 15 నుండి 19 వరకు ఐదు రోజుల పాటు ఈ వేడుకలు జరగనున్నాయి అని గేదెల జనార్ధనరావు తెలిపారు. ఫెస్టివల్‌లో భాగంగా యువతను ప్రోత్సహించేందుకు వివిధ క్రీడలు సాంస్కృతిక పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డా. గేదెల రవి అసిస్టెంట్ ప్రొఫెసర్ చైర్మన్, మన్య ప్రగతి.మీనాక ఉమామహేశ్వర రావు, గేదెల వినయ్ ఆరిక శశికర్, నిమ్మక సాయి, ఆరిక కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా సీసీ రోడ్డు పనులు

కంచిలి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త



కంచిలి మండలంలో ఎక్కల గ్రామంలో సుమారు 420మీటర్ల సీసీ రోడ్డు పనులు 24 లక్షలతో సెరవేగం గా జరుగుతున్న పనులు తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం టీడీపీ కంచిలి మండలం అధ్యక్షులు మాదిన రామారావు, ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, స్టేట్ కార్యదర్శి హరిబాబు,కాతిల. చందు, కొణతాల. శివ,తల గాన. దామోదర్, కాతిల.వసంత్ తదితరులు పాలుగున్నారు. ఈ రోడ్డు కి కృషి చేసిన ఇచ్చాపురం శాసన సభ్యులు మరియు ప్రభుత్వం విప్ డాక్టర్ శ్రీ బేందాళం అశోక్ బాబు గారు కి ధన్యవాదములు తెలియజేసారు

## రూ. 8.15 లక్షలు చోరి చొత్తును పట్టుకున్న పోలీసులు

### - మూడు సంవత్సరాలుగా దొంగతనాలకు పాల్పడుతున్న నింధితులు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 01 (ప్రభాతవార్త)

మండలంలోని జాతీయ రహదారి జర్జంగి ధరి గత మూడు సంవత్సరాలుగా దొంగ తనాలకు పాలుపడుతు తప్పించుకు తిరుగుతున్న 6గురు నిందితులను స్థానిక ఎసఐ వి. సత్యన్నారాయణ తన సిబ్బందితో కలిసి ఆదివారం మధ్యాహ్నం పట్టుకున్నారు. స్థానిక స్టేషన్‌లో టెక్కలి డీఎస్పీ డి. లక్ష్మణరావు విలేకర్లు సమావేశం నిర్వహించి నిధుతులను విలేకర్లుముందుకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా బోగాపురం, పుసపాటిరేగ మండలాలకు చెందిన ఎం. రాము, నెల్లి మోహనరావు, పోతుల శ్రీను, ఎం. నాగరాజు, ఎం. శ్రీనివాస్, నెల్లి రాఘుబాబులు వీరిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తలగించారు. వీరితో రాము ఎలక్ట్రికల్ పనులు బాగా తెలిసిన వాడు కావడంతో పలు మండలాలకు చెందిన విద్యుత్ ట్రాన్సుఫార్మర్‌కు చెందిన కాపర్, అల్యూమిన్యయం దొంగతనంగా తీసేవారు. అయితే పట్టుబడిన నిందితులనుంచి 607 కేజీలు రాగి, 20 కేజీలు సిల్వర్‌లును ఆరు సెల్‌పోన్లు స్వాదీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. అయితే కోటబొమ్మాళిలో ఎక్కువగా ఏడు కేసులు నమోదుకాగా లావేరు, జలుమూరు, టెక్కలి, మందస మండలాలలో వీరు పై మూడేసి చొప్పున్న కేసులు అలాగే జేఆర్ పురం రెండు, నందిగాం, ఎచ్చెర్ల, పాతపట్నం, కవిటి ఒక్కక్కటి కేసులు వీరిపై నమోదు అయ్యాయి. అయితే నిందితులు వారు వినియోగించే ఆటోను, ద్విక్రవాహనంపై ఎలాంటి అనుమానాలు లేకుండా నెంబర్లు కూడా కనిపించకుండా తిరిగేవారు. గ్రామ శివారు గల ట్రాన్సుఫార్మల్‌లు గుర్తించి దొంగతనాలకు పాల్పడి ఎక్కువ రేటు ఉన్నప్పుడు అమ్ముకోవాలని ఉద్దేశంతో దాచి ఉంచారు. అయితే ఆదివారం కూడా ఎక్కడెక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లును గుర్తించేందుకు రిక్కి వేస్తుంగా వారు పట్టుబడ్డారు. వీరు అరుగురు పైన కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని డీఎస్పీ తెలిపారు. వీరిని పట్టుకున్న ఎసఐ సత్యన్నారాయణ, కానిస్టేబుల్ బాలరాజు, చంద్రశేఖర్‌లను ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో టెక్కలి రూరల్ సిఐ కె. శ్రీనివాసరావు ఉన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 01 (ప్రభాతవార్త)



నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 11 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 10,63,450 విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని అన్నారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్య విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, వారి సంక్షేమం మరియు ఆరోగ్యంపై పూర్తి భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స అందించేందుకు అవసరమైనంత నిధులు ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. పేద ప్రజల వైద్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అనేక నిరుపేద కుటుంబాల్లో ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని తెలిపారు. రాష్ట్రంలో వైద్య విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కింజరాపు హరివర ప్రసాద్‌తో పాటు నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రేమ అనే రెండు అక్షరాల భవిష్యత్తు చీకటిమయం..కేజీబీవీ దత్తత అధికారి చిరంజీవులు

సీతంపేట ఫిబ్రవరి1 ప్రభాతవార్త



ప్రేమ అనే రెండు అక్షరాలతో బంగారు భవిష్యత్తు చీకటిమయం చేసుకోవద్దని కస్తూరిబా బాలికల పాఠశాల దత్తత అధికారి చిరంజీవులు స్పష్టం చేశారు. ఆదివారం సీతంపేట కేజీబీవీలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకుంటున్న విద్యార్థినిలు లేనిపోని ప్రేమ అనే ఆకర్షణలకు లోనై బంగారు భవిష్యత్తు చీకటిమయం అవుతుందని బాల్య వివాహాల వల్ల నష్టపోతున్నారని తెలిపారు. పాఠశాలలో 8 9 10, ఇంటర్ మొదటి సంత్సరం, ద్వితియ సంత్సరం విద్యార్థినులకు విద్యార్థి దశలో ప్రేమ అనే రెండు అక్షరాలకు ఆకర్షితులైతే జీవితంలో జరిగే పరిణామాలపై దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎం.స్పందన, ఉపాధ్యాయులు డి.యమున, ఆర్.నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పై అంబటి అనుచిత వ్యాఖ్యలు క్షమాపణ చెప్పాలి.. ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన



ఆమదలవలస, ఫిబ్రవరి 1,(ప్రభాతవార్త)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో అంబటి రాంబాబు తీరుపై ఘాటుగా విమ ర్శించారు. రాజకీయాల్లో విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనమని కూన రవికుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, అంబటి చేసిన వ్యాఖ్యలు అత్యంత నీచమైనవని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నోరు పారేసుకున్న కారణంగానే ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారని, ఘోర పరాజయం ఎదురైనా అంబటి రాంబాబుకు సిగ్గు రావడం లేదని మండిపడ్డారు. వైసీపీ మళ్లీ బూతుల సంస్కృతిని రాజకీయాల్లోకి తెస్తూ రాష్ట్ర రాజకీయాలను కలుషితం చేస్తోందని ఆరోపించారు. గొడవలు, హత్యలకు ప్రయత్నించే ధోరణిని ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని విమర్శించారు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అంబటిని రాజకీయాల నుంచి బహిష్కరించాలన్నారు. తన నోరును అదుపులో పెట్టుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

## ప్రేమ అనే రెండు అక్షరాల భవిష్యత్తు చీకటిమయం

### కేజీబీవీ దత్తత అధికారి చిరంజీవులు

సీతంపేట ఫిబ్రవరి1 ప్రభాతవార్త



ప్రేమ అనే రెండు అక్షరాలతో బంగారు భవిష్యత్తు చీకటిమయం చేసుకోవద్దని కస్తూరిబా బాలికల పాఠశాల దత్తత అధికారి చిరంజీవులు స్పష్టం చేశారు. ఆదివారం సీతంపేట కేజీబీవీలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ చదువుకుంటున్న విద్యార్థినిలు లేనిపోని ప్రేమ అనే ఆకర్షణలకు లోనై బంగారు భవిష్యత్తు చీకటిమయం అవుతుందని బాల్య వివాహాల వల్ల నష్టపోతున్నారని తెలిపారు. పాఠశాలలో 8 9 10, ఇంటర్ మొదటి సంత్సరం, ద్వితియ సంత్సరం విద్యార్థినులకు విద్యార్థి దశలో ప్రేమ అనే రెండు అక్షరాలకు ఆకర్షితులైతే జీవితంలో జరిగే పరిణామాలపై దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎం.స్పందన, ఉపాధ్యాయులు డి.యమున, ఆర్.నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి ప్రమీల

ఆమదాలవలస, ఫిబ్రవరి 1,(ప్రభాతవార్త)



మండలంలోని వంజంగి, కొత్తవలస, కంచరపు వానిపేట గ్రామాలకు చెందిన పలువురుకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి మాజీ ఎంపీపీ కూన ప్రమీల పంపిణీ చేపట్టారు. వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి అందించాలని పలువురు ఎమ్మెల్యే రవికుమార్ కు విన్నవించుకున్నారు. వారి విన్నపాన్ని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కార్యాలయానికి అందించారు. ఈ దరఖాస్తులు పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయం సహాయనిధి మంజూరు చేశారు. కొత్తవలస గ్రామానికి చెందిన గురుగుబెల్లి అన్నపూర్ణ కు 1 లక్ష 36 వేల 596, కొమరగిరి మనోజ్ కు రూ. 52800, కలివరం పంచాయతీ కంచరపు వాని పేట గ్రామానికి చెందిన దవల కృష్ణకు రూ. 68,280 వంజంగి గ్రామానికి చెందిన మెంద రమణారావు కు రూ. 88516 పైడి భవాని కి రూ. 47700 రూపాయల విలువ చేసే సీఎం సహాయనిధి చెక్కులను ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే సతీమణి ప్రమీల అందజేశారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ సనపల డిల్లేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు గురుగుబెల్లి అప్పలనాయుడు మాజీ సర్పంచులు గురుగుబెల్లి మోహనరావు, ఎండ అప్పలనాయుడు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## బిసివై ఇచ్ఛాపురం నియోజకవర్గ కన్వీనర్‌గా బడ్డీ మురళి నియామకం



ఇచ్ఛాపురం,ఫిబ్రవరి 01 (ప్రభాతవార్త)

భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) శ్రీకాకుళం జిల్లా పరిధిలోని ఇచ్ఛాపురం నియోజకవర్గ కన్వీనర్‌గా బడ్డీ మురళిని నియమించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో ఆయనకున్న బలమైన అనుబంధం, పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, నిరంతర ప్రజాసేవను పరిగణలోకి తీసుకుని బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఈ కీలక బాధ్యతను ఆయనకు అప్పగించారు. ఈ నియామకం పట్ల బడ్డీ మురళి హర్షం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ లక్ష్యాలు, ఆశయాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పోరాటం చేయడమే తన ప్రధాన లక్ష్యమని, యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేస్తూ బిసివై పార్టీని ప్రజల మధ్యకు తీసుకెళ్లే బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని బడ్డీ మురళి స్పష్టం చేశారు.

## మన్యం నుంచి పట్నబాటపడుతున్న ఆదివాసీలు

సీతంపేట ఫిబ్రవరి1 ప్రభాతవార్త



సీతంపేట మన్యంలో ఉపాధి పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆదివాసీలు ఉపాధి పనులకు పట్టణ బాటపడుతున్నారు. ఆదివారం వీరంతా పనులు కోసం గుడివాడ ఏలూరు భీమవరం వ్యవసాయ పనులకు తరలి వెళ్లారు. ఆ ప్రాంతంలో రబి పంట రెండో వ్యవసాయ చేపల చెరువులు పనుల్లో ఉపాధి లభించడంతో ఈ ప్రాంతంలో ఉపాధి పనులు ప్రారంభం అయినంతవరకు ఆ ప్రాంతంలో వ్యవసాయ పనులు చేసుకోవడానికి వెళ్తున్నారు రోజుకు అన్ని ఖర్చులు పెట్టుకొని ఒక వ్యక్తికి 600 రూపాయలు కూలి లభిస్తుందని ఇక్కడ పనులు దొరకడం లేదని అందుకే ఆ ప్రాంతం వెళ్లడం జరుగుతుందని వెళ్తున్న ఆదివాసీలు స్పష్టం చేశారు. ఇక్కడ నుండి కూలీలు తీసుకువెళ్లడానికి ప్రత్యేక వాహన సౌకర్యం కూడా కల్పించారు.

## లక్షలు ఖర్చు వృథాగా పడి ఉన్న నీళ్లు ట్యాంకు



సీతంపేట ఫిబ్రవరి1 ప్రభాతవార్త

గిరిజనులు త్రాగునీటి అవసరాలు తీర్చడానికి ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో లక్షల రూపాయలు ఖర్చు చేసి మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేసినప్పటికీ దానిని వినియోగంలోకి తీసుకురావడంలో అధికారులు లు వైఫల్యం చెందారు. దీంతో గత ఏడు నెలలుగా వృధాగా మంచినీటి ట్యాంకు వదిలేసారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. కుద్దపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న దిగువకారి మానుగూడ ఎగువకారి మానుగూడలో 200 ఆదివాసీ కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. వీరికి నీటి అవసరాలు తీర్చాలని ఉద్దేశంతో మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేశారు. అయినాప్పటికీ నీటి అవసరాలు తీర్చుకున్న వృధాగా పడి వేయడంతో ఆ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ సవర బాపయ్య అధికారులు తీరును తప్పుపడుతున్నాడు. వేసవి కాలం సమీపిస్తుండడం తాగునీటి అవసరాలు ఇబ్బందులు ఉంటాయని ఐటీడీఏ పీవో దృష్టిసారించి వృధాగా పడి ఉన్న మంచినీటి ట్యాంకు వినియోగంలోకి తీసుకురావాలనే కోరుతున్నారు.

## అంగన్వాడీలను మరింత బలోపేతం చేయాలి : ప్రభుత్వ విప్ బెందాల అశోక్

కవిటి ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త)



అంగన్వాడీలను మరింత బలోపేతం చేయాలంటూ ప్రభుత్వ విప్పు డాక్టర్ బెందాళం అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలం మునుపుట్టిక గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ అంగన్వాడీలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని పిల్లలతో పాటు బాలింతలకు కూలింతలకు అందిస్తే వారి ఆరోగ్యము మెరుగుపడుతుందని అన్నారు ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోబడతాయని గంటాపదంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇచ్చాపురం జనసేన సమన్వయకర్త దాసరి రాజు,మాజీ జడ్పిటిసిలు బెందాళం రమేష్ వందల కృష్ణారావు ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్ పిఎసిఎస్ అధ్యక్షులు బాస్ దేవ్ ప్రధాన్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పిలి నాగమణి కుటుంబానికి అన్నపూర్ణ అమృతహస్తం



రామయ్యపుట్టుగ, ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త)

మండలంలోని రామయ్యపుట్టుగ గ్రామానికి చెందిన కుప్పిలి నాగమణి కుటుంబానికి కుసుంపురం కేంద్రంగా పనిచేస్తున్న మాతృమూర్తి యువజన సేవా సంఘం అండగా నిలిచింది. అన్నపూర్ణ అమృతహస్తం పేరుతో నెలలకు సరిపడ నిత్యాసర సరుకులు అందించింది. ఆమె కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతుందని తెలిసి వైద్య పరీక్షలు నిమిత్తం రూ. 6000 నగదు అందజేసింది. కార్యక్రమంలో పూడి సత్యనారాయణ పాండవ శేఖర్ ,మోహన్, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలే ఇల్లు- వృత్తే దైవం

జలుమూరుఫిబ్రవరి 1 (ప్రభాత వార్త)



పాఠశాలే ఇల్లు- వృత్తే దైవముగా భావించిన జలుమూరు మోడల్ స్కూల్ నందు పనిచేస్తున్న ఉపాధ్యాయులు మెండ రామారావు. ఈయన ఉదయము పాఠశాలకు 8:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు బోధనా కార్యక్రమాల్లో నిమగ్నమై ఉంటారు. అంకితభావంతో సెలవు దినాలలో సైతం పాఠశాలలోని మొక్కలను సంరక్షిస్తూ పాఠశాలను పరిశుభ్రముగా, ఆహ్లాదకరముగా సుందరముగా తయారు చేశారు. రెండు సంవత్సరముల క్రిందట మండలములోనే అపరిశుభ్రముగా ఉన్న పాఠశాలను నేడు రాష్ట్రస్థాయిలో జలుమూరు మోడల్ ప్రైమరీ స్కూల్ ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్ద గలిగారు అనటంలో సందేహం లేదు. ఆయన కృషి ఘ ణనీయమైనదని గ్రామస్తులు, మండల విద్యాశాఖ అధికారులు కొనియాడుతూ ఉంటారు.

## కిడ్నీ రోగికి పూర్వ విద్యార్థుల వితరణ



కవిటి ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

కిడ్నీ రోగికి కవిటి ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1990 బి91 వ సంవత్సరం చదివిన పూర్వ విద్యార్థులు ఆర్థిక సహకారాన్ని అందించిన సంఘటన ఆదివారం జరిగింది. మండలం డి జిపుట్టిగ పంచాయతీ వడ్డి జళు ్ళ పుట్టు గా గ్రామానికి చెందిన డోలాయి హరి ఇటీవల కిడ్నీ కిడ్నీ వ్యాధి బారినపడి అనేక సమస్యలతో సతమతమవుతున్నాడు. సమాచారం తెలుసుకున్న పూర్వ తోటి విద్యార్థులు ఆదివారము నాడు గ్రామానికి వెళ్లి హరికి 10000 రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా నీకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

## మద్దువలసలో అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం

మద్దువలన, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

జగన్నాధవలస గ్రామం మద్దువలస పంచాయతీ పర్యాటక ప్రాంతంలో 31 అడుగులు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం జరుగుచున్నది. ఈ ఆలయం రాజాం నియోజకవర్గంలో అతి పెద్ద విగ్రహంగా గుర్తించబడుతుంది ముఖ్యంగా ఆలయ సమీపంలో పాండవుల కొండ బోడికొండ సంజీవ్ కొండ మరియు మద్దువలస రిజర్వాయర్ ఆనుకొని ఉన్నవి పైవన్నీ యూ పర్యాటక ప్రాంతంగా గుర్తించబడినవి. ముఖ్యంగా ఈ ఆలయ నిర్మాణానికి జగన్నాధవలస గ్రామ ప్రజలు మరియు గ్రానైట్ కంపెనీ వారు ఇతరులు ధన సహాయముతో నిర్మించబడుతున్నది సత్తిరాజు ఎల్ఐసి ఏజెంట్ జగన్నాధవలస ఆలయ నిర్మాణం దగ్గర తెలిపారు

## నిలబెట్టుకున్న నమ్మకం.. నేరాన్ని అడ్డుకున్న సిటీ పోలీస్

- ఆపదలో ఉన్న మహిళకు అండగా నిలిచిన విశాఖపట్నం సిటీ పోలీసులు
- మోసగాడి ఆట కట్టించిన సీపీ డా శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

నిస్సహాయ స్థితిలో ఉన్న ఓ మహిళను మోసం చేయాలన్న నేరస్థుడి కుట్రను విశాఖపట్నం సిటీ పోలీసులు చాకచక్యంగా భగ్నం చేశారు. బాధితురాలి ఫోన్ కాల్‌కు తక్షణమే స్పందించిన నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో మహారాణిపేట పోలీస్ స్టేషన్ సిఐ దివాకర్ యాదవ్ తన బృందంతో రంగంలోకి దిగడంతో ఓ పెను ప్రమాదం తప్పింది. నగరానికి చెందిన ఓ మహిళ భర్త అనారోగ్యంతో మంచాన పడగా, కుమార్తె కూడా సమస్యల్లో ఉండటంతో తీవ్ర మానసిక ఆందోళనలో ఉంది. ఆమె వద్ద విలువైన ఆస్తి ఉండటాన్ని గమనించిన అజ్జాడ బాలకృష్ణ అనే వ్యక్తి, తాను సెక్యూరిటీ గార్డునని చెప్పుకుని సహాయం చేస్తానని నమ్మబలికి ఆమె ఇంట్లోకి ప్రవేశించాడు. అయితే అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన మహిళ అప్రమత్తమై నేరుగా నగర పోలీసు కమిషనర్‌ను ఫోన్ ద్వారా ఆశ్రయించింది. బాధితురాలి గోడు విన్న సీపీ డా. శంఖబ్రత బాగ్చి వెంటనే విచారణకు ఆదేశించారు. దీంతో ఎమ్మార్వేట సీఐ దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అజ్జాడ బాలకృష్ణ సామాన్యుడు కాదని, 2010లో ఇద్దరు చిన్నారుల హత్య కేసులో దోషిగా తేలి పదేళ్ల జైలు శిక్ష అనుభవించిన నేరచరిత్ర ఉన్న వ్యక్తిగా గుర్తించారు. జైలు నుంచి విడుదలైన అనంతరం చిరునామా మార్చుకుని, నిస్సహాయులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తేల్చారు. సీపీ ఆదేశాలతో మహారాణిపేట పోలీసులు బాలకృష్ణను బైండోవర్ చేసి, భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ ఇచ్చారు. తక్షణ చర్యలతో తన కుటుంబాన్ని పెను ప్రమాదం నుంచి కాపాడినందుకు బాధితురాలు భావోద్వేగానికి గురై పోలీసు కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. "మీపై పెట్టుకున్న నమ్మకం నిజమైంది సార్.. మమ్మల్ని నరకం నుంచి కాపాడారు" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా సిటీ పోలీసులు ప్రజలకు కీలక సూచనలు చేశారు. అపరిచితులను నమ్మే ముందు వారి వివరాలు పూర్తిగా పరిశీలించాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఆస్తిపాస్తుల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి. నగర ప్రజలు తమకు ఎలాంటి సమస్యలు ఉన్నా 79950 95799 నంబరుకు తెలియజేయాలని సీపీ శంఖబ్రత బాగ్చి సూచించారు.

## అన్ని వర్గాలకూ మేలు చేసేలా కేంద్ర బడ్జెట్

- రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి హర్షం



గాజువాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 202627 వార్షిక బడ్జెట్ దేశాన్ని ఖివికసిత్ భారత్‌ఖి దిశగా పయనింపజేసేలా ఉందని రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి కొనియాడారు. ఆదివారం బడ్జెట్ ప్రతిపాదనలపై స్పందించిన ఆయన, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూనే అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు ఆదాయపు పన్నులో ఊరటనివ్వడం, పన్ను నిబంధనలను సరళీకరించడం హర్షణీయమన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం ఏఐ ఆధారిత పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయడం భవిష్యత్ భారత్ నిర్మాణానికి దిక్సూచిలా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎంఎస్ఎంఈలు, తయారీ రంగానికి అవసరమైన క్రెడిట్ సౌకర్యాలు కల్పించడం ద్వారా పారిశ్రామికాభివృద్ధి మరింత ఊపందుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధికి ఈ బడ్జెట్ ఒక బలమైన పునాది అని శ్రీరామమూర్తి స్పష్టం చేశారు.

## ఆరోగ్య అవగాహనపై పెన్ స్కూల్ చిన్నారుల మినీ మారథాన్

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



నగరంలోని ఆర్కే బీచ్ వద్ద ఆదివారం పెన్ స్కూల్ ఆధ్వర్యంలో పిల్లల్లో ఆరోగ్య అవగాహన, శారీరక దృఢత్వం మరియు మనోహరత్వం పెంపొందించాలన్న లక్ష్యంతో మినీ మారథాన్ విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్ స్కూలుకు చెందిన చిన్నారులు మూడు సంవత్సరముల నుండి ఆరు సంవత్సరముల వయసు గల 301 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ రాధాకృష్ణ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి జెండా ఊపి మారుథాన్ను ప్రారంభించారు. మారథాన్ వైఎంసిఏ నుండి అంబికా సీ గ్రీన్ వరకు బీచ్ రోడ్డును అనుసరించి సాగింది. పిల్లల ఆరోగ్యం పై, శారీరక దృఢత్వం పై అవగాహన కలిగించే నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పరుగులు తీశారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షురాలు అనిత పెరేరా మేడం మాట్లాడుతూ పిల్లలు నిత్యం వ్యాయామం చేయడం ద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా మారుతారని చరవాణి వినియోగాన్ని తగ్గించి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు హేయం



విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత హేయమని, బేషరతుగా క్షమాపణ చెప్పకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని టీడీపీ పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, మరి జీవీఎంసీ 33 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ శ్రీమతి తిరుమల దేవి చక్రవర్తి 33 వ వార్డు పార్టీ ఆఫీసులో హెచ్చరించారు. చక్రవర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోలికొస్తే తాట తెస్తామని హెచ్చరించారు. వ్యక్తిగత దూషణలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. అసభ్య వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. క్షమాపణ చెప్పేవరకు రాజకీయంగా, ప్రజాస్థాయిలో పోరాటం కొనసాగిస్తామని విల్లూరి డాక్టర్ చక్రవర్తి హెచ్చరించారు.

## లక్ష్మణ్ దేవ్‌ను అభినందించిన ఎంపీ శ్రీ భరత్




విశాఖపట్నం, ఫిబ్రవరి1, ప్రభాతవార్త

ప్రాచీన విద్య కర్రసామును నేటి విద్యార్థులకు నేర్పిస్తున్న బి. ఏ లక్ష్మణ్ దేవ్ ను విశాఖ ఎంపీ శ్రీ భరత్ అభినందించారు. ఏయూలో జరిగిన ఓ కార్యక్రమంలో శ్రీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ సెంట్రల్ పార్క్ లో అనేక ఏళ్ల నుండి విద్యార్థులకు కర్ర సాము కత్తి సాము విద్య నేర్పించడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేసి నేటి తరానికి అందిస్తున్నారన్నారు. సుమారు 40 మంది ట్రైబల్ విద్యార్థులకు కీ కర్రసాము ట్రైనింగ్ జరిగిందని చెప్పారు.

## సింహాద్రి అప్పన్నను సేవలో రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు

గోపాలపట్నం ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల ఆధ్యాత్మిక ఆధారంగా, భక్తుల కోర్కెలను తీర్చే దివ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచల శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు ఆదివారం ఉదయం సకుటుంబ సమేతంగా దర్శనం చేసి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ పర్యవేక్షణలో ఆలయ అధికారులు కమిషనర్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి బి. సత్య శ్రీనివాస్ పి.ఆర్.ఓ నాయుడు, అర్చక స్వాములు నాదస్వర మంగళ వాయిద్యాలనడుమ వేదమం త్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం అందించారు. ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం కమిషనర్ దంపతులు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసి భక్తిశ్రద్ధలతో గర్భగుడికి ప్రవేశించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, స్వామివారి దివ్య మంగళ విగ్రహాన్ని దర్శించి ఆధ్యాత్మిక పరవశాన్ని అనుభవించారు. దర్శనానంతరం వేద పండితులు కమిషనర్ దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు స్వామివారి శేష వస్త్రంతో కమిషనర్‌ను ఘనంగా సత్కరించి, స్వామివారి జ్ఞాపికగా స్వామివారి పోటో ప్రసాదాలు అందజేశారు.

## భక్తి పారవశ్యంతో సాగిన శ్రీ కృష్ణ అర్పణం

ఆనందపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠ మందిరంలో నిర్వహించిన శ్రీకృష్ణార్పణం కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగింది. హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో హరే కృష్ణ వైకుంఠంలో శ్రీ శ్రీ రాధా మదన మోహన్ మందిరంలో ఆదివారం నాట్యరాదానా ఆర్ట్స్ అకాడమీ కళాకారులు నంబాల జ్యోతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ లీలలు నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను డాక్టర్ నిష్కించిన భక్త దాస అభినందిచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రోత్సహించడానికి కార్యక్రమాలు రూపొందించామని చెప్పారు.

## వైభవంగా మాఘ పౌర్ణమి వేడుకలు

మాధవధార ఫిబ్రవరి 1, ప్రభాతవార్త





ఎంతో విశిష్టత కలిగిన మాధవధారలో గల లీలా మాధవస్వామి దేవాలయంలో ఆదివారం వైభవంగా మాఘ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సనపల వరహానరసింహం, సనపల శ్రీనివాసం, సనపల గోవింద, సనపల రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో మాఘ మాసంలో వచ్చే రెండవ ఆదివారం, మాఘ పౌర్ణమి సందర్భంగా మాధవస్వామి ఆలయం వద్ద వేకువ జాము నుంచే విశేష పూజలు నిర్వహించారు. వేకువ జాము నుంచే వేలాది మంది భక్త జనం పోటెత్తారు. ఏటా మాఘమాసంలో ఈ ఆలయంలో ఉత్సవాలు జరగడం సంప్రదాయంగా వస్తోంది. తెల్లవారు జాము నుంచి మాధవధార జలదార వద్ద పుణ్యస్నానాలతో జలధార ప్రాంతం అంత జనసంద్రంగా మారి కోలహాలంగా మారింది. మాఘమాసం రెండవ ఆదివారం, పౌర్ణమి కావడంతో ఒరిస్సా, విజయనగరం, ఉమ్మడి విశాఖ జిల్లాల నుండి స్వామి వారిని దర్శనం కోసం భక్త జనం వేలాదిగా తరలి వచ్చి లీలా మాధవ స్వామి వారిని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాధవ స్వామి ఆలయ ప్రాంగణంలో సనపల సూర్యనారాయణ, అన్నపూర్ణ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు సనపల సత్యనారాయణ, పద్మావతి దంపతుల దంపతులు ఉదయం సుమారు 1500 మంది భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. మధ్యాహ్నం చౌదరి రమేష్, పద్మశ్రీ దంపతులు 2000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సనపల బంగార్రాజు, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పాల్గొని వారి చేతులు మీదుగా అన్నసమారాధన ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ పురాణాలు ప్రకారం మాఘ పౌర్ణమి రోజున తెల్లవారు ఝామున వెళ్లి సముద్రస్నానము, జలధార స్నానం చేయడం మంచిదని, మాఘమాసం, కార్తీక మాసం, వైశాఖ మాసలలో దేవతారాధన మరింత శ్రేష్టమైనదన్నారు. ఈ రోజున ఏ నియమాన్ని పాటించినా అది విశేష ఫలితం ఇస్తుందని భక్తుల విశ్వాసం అని పేర్కొన్నారు. సాయంత్రం నుంచి ఉత్సవ విగ్రహాలను మాధవధార పురవీధులలో తిరువీధి నిర్వహించారు. భక్తులు తిరువీధిలో స్వామిని చూసి పులకరించిపోయారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, మాధవధార గ్రామ స్థానికులు పలు ఏర్పాట్లు చేసి పర్యవేక్షణ చేసారు. ఈ కార్యక్రమంలో సనపల సత్యనారాయణ, పద్మవతి, పప్పల వరహానరసింహం, పప్పల సునీత, మూల రాము, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పిన్నాకిల్‌లో జూమ్ ఎండోస్కోపీపై జాతీయ వర్క్ షాప్

- ముఖ్య అతిథిగా లోక్ సభ సభ్యురాలు దగ్గుబాటి పూరందేశ్వరి

ఆరిలోవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త




రిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న పిన్నాకిల్ హాస్పిటల్స్‌లో శనివారం క్యాన్సర్‌ను వ్యాపించే ముందే గుర్తించే ప్రాణరక్షక సాంకేతికతలపై కేంద్రీకృతమైన న్యారో బ్యాండ్ ఇమేజింగ్, జూమ్ ఎండోస్కోపీపై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్కుషాప్ కు ముఖ్య అతిధిగా లోక్ సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి హాజరై ఆమె చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పిన్నాకిల్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శ్రావణ్ కుమార్ కొర్రపాటి మాట్లాడుతూ.. సాధారణ ఎండోస్కోపీలు వైట్ లైట్‌ను ఉపయోగిస్తే, ఈ వర్క్‌షాప్‌లో చర్చించిన (ఎన్బిఐ), జూమ్ ఎండోస్కోపీ సాంకేతికతలు జీర్ణవ్యవస్థకు హైడెఫినిషన్ మైక్రోస్కోప్‌లా పనిచేస్తాయని, ఎన్బిఐ ప్రత్యేక కాంతి ఫిల్టర్లను ఉపయోగించి దాగి ఉన్న క్యాన్సర్ కణాలు, రక్తనాళాలను స్పష్టంగా చూపిస్తుందని, జూమ్ ఎండోస్కోపీ కడుపు, పేగుల పొరలను రియల్ టైమ్‌లో సూక్ష్మస్థాయిలో పెద్దదిగా చూపిస్తుందని, ఈ రెండు సాంకేతికతలు కలిసి క్యాన్సర్‌ను అత్యంత ప్రారంభ దశలోనే గుర్తించడానికి సహాయపడతాయని తెలిపారు. దీని వల్ల పెద్ద శస్త్రచికిత్సలు లేదా పునరావృత పరీక్షల అవసరం తగ్గి, చికిత్స మరింత సులభంగా మారుతుందన్నారు. జపాన్‌లోని ఒసాకా ఇంటర్నేషనల్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన డా. నోరియా ఉయెదో ఆన్‌లైన్ లెక్చర్ ఇచ్చారని తెలిపారు. ఈ తరహా వర్క్ షాప్ ఆంధ్ర ప్రదేశ్ లో తొలిసారిగా నిర్వహించడం జరిగిందని, రోగులకు మెరుగైన ఫలితాలు, ప్రపంచంలోని ఉత్తమ సాంకేతికతను అందించడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పుణేకు చెందిన డా. అమోల్ బాపాయే, హైదరాబాద్ ఎఐజీ కు చెందిన డా. జహీర్ నబీ పాల్గొన్నారు.

## ముస్తఫా ముస్లిం సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయం

- నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చీ

ఆరిలోవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయమని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ అన్నారు. ఈ మేరకు ఆదివారం ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే పలు సేవాకార్యక్రమాల్లో భాగంగా ఆరిలోవ డ్రైవర్స్ కోలని షాదీఖానాలో పేదలకు ఉచితంగా దుపట్ల పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి విచ్చేసి ఆయన చేతులు మీదుగా పేద మహిళలకు, వృద్ధులకు దుప్పట్లను పంపిణి చేశారు. కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు షేక్ కాలిషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల ట్రైకాండో ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. చిన్నతనం నుండే ఆత్మరక్షణ విద్యను అభ్యసిస్తున్న బాలికలను సీపీ అభినందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ అసోసియేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమన్నారు. ఈ తరహా సేవలు మరింతమందిని ప్రేరేపించి సేవకులుగా మారుస్తాయన్నారు. భవిష్యత్ లో అసోసియేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా విద్యార్థులకు ఉన్నతమైన విద్యావకాశాలు అందిపుచ్చుకునేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాకి గంగరాజు, ముగడ రాజారావు, విశిష్ట అతిధులు హాజీ అబ్బాస్ హుస్సేన్, అహ్మద్, హాజీ హబీబ్, యాసిన్ బాబా, మహ్మద్ అబ్దుల్ సహా అసోసియేషన్ సభ్యులు, కమల్ భాషా, అక్బర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల తీర్థ మహోత్సవ పత్రికా ఆవిష్కరణ

గాజువాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డు పరిధిలోని హరిజన జగ్గయ్య పాలెంలో రానున్న ఫిబ్రవరి 14వ తేదీన నిర్వహించ తలపెట్టిన శ్రీ సీతారాముల పరస తీర్థ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆది వారం ఘనంగా ఆవిష్కరించారు. హరిజన జగ్గయ్యపాలెం అరుంధతీ సేవ సంఘం ప్రతినిధులు 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా తీర్థ మహోత్సవ పత్రికను విడుదల చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. భక్తులందరూ ఈ తీర్థ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సేవా సంఘం సభ్యులు పెట్లి అప్పారావు, పెట్లి రవికుమార్, తెగేటి రాము, రమణ, పెద్దాడ రాజు, కణితి కోటీశ్వరరావు, కొత్తలంక భాస్కరరావు, ఆనంద్, జి కళ్యాణ్ రామాంజనేయులు, నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద సంస్థలో.. ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



వీఎంఆర్డీఏ మాజీ చైర్మన్, స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు 65వ జయంతి సందర్భంగా శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సహకారంతో ద్రోణంరాజు శ్రీవత్సవ ఆధ్వర్యంలో ఆదివారం వన్ టౌన్ లో వున్న స్వామి వివేకానంద సంస్థలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది కంటి పరీక్షలు చేయించుకోగా, మరో 30 మందికి ఉచితంగా సర్జరీ చేయడానికి ఎంపిక చేసారు. అనంతరం జరిగిన అన్న దానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, తైనాల విజయకుమార్, సమన్వయకర్తలు మొల్లి అప్పారావు, తిప్పల దేవానరెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షులు పేడాడ రామణికుమారి, స్వామి వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్, కార్పొరేటర్లు బిపిన్ జైన్, వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, జాన్ వేస్లీ, పల్లా దుర్గారావు, వంకాయల తాతాజి, మాజీ కార్పొరేటర్లు జగ్గూపిల్లి అప్పలరాజు, సంస్థ అధ్యక్షులు సురాడ అప్పారావు, వార్డు ప్రెసిడెంట్లు, అనుబంధ సంఘాల నాయకులు, దక్షిణ నియోజకవర్గ సీనియర్ నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్: కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతాయని, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. అలాగే"మీ కోసం" కాల్ సెంటర్ 1100 సేవలు, వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## అధునాతన సాంకేతికకు కిమ్స్ పెద్దపీట

- విజయవంతంగా అంతర్జాతీయ సదస్సు.. దేశ, విదేశాల నుండి 300పైగా హాజరు

విశాఖపట్నం, ప్రభాతవార్త




కిమ్స్ హాస్పిటల్స్, సీతమ్మధారా, కిమ్స్ ఐకాన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో అడ్వాన్స్డ్ పల్మనరీ నోడ్యూల్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు దేశ, విదేశాలకు చెందిన నిపుణులతో పాటు దేశవ్యాప్తంగా 300 మందికి పైగా పల్మనాలజిస్టులు, వైద్యులు, ఆంకాలజిస్టులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఊపిరితిత్తుల్లో ఏర్పడే నోడ్యూల్స్ (ఊపిరితిత్తుల్లో ఏర్పడే గడ్డలు)ను గుర్తించడం, చికిత్స చేయడంలో ఆధునిక విధానాలపై చర్చించారు. రేడియల్ ఎండోబ్రోంకియల్ అల్ట్రాసౌండ్ (నితీగేళీ), కోన్ బీమ్ కంప్యూటెడ్ టోమోగ్రఫీ, బాడీ విజన్ నావిగేషన్, ఆగ్మెంటెడ్ ఫ్లోరోస్కోపీ, రోబోటిక్ బ్రోంకోస్కోపీ, బ్రోంకోస్కోపిక్ ట్రాన్స్‌పారెంకైమల్ నోడ్యూల్ యాక్సెస్ (తీగిశివితి), క్రయో బయాప్సీ, రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ వంటి అత్యాధునిక నిర్ధారణ, చికిత్సా పద్ధతులపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్ విశాఖట్నంకు చెందిన ప్రముఖ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ కన్సల్టెంట్ డా. భారత్ చుక్కా, డా. కెఎస్. ఫణీంద్రలు మాట్లాడుతూ, ఊపిరితిత్తుల నోడ్యూల్స్‌ను తొలిదశలోనే ఖచ్చితంగా గుర్తించడం ద్వారా రోగుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. వేగంగా మారుతున్న సాంకేతికతను రోజువారీ వైద్య విధానాలతో అనుసంధానం చేయడమే ఈ సదస్సు లక్ష్యమని చెప్పారు. సదస్సులో భాగంగా కిమ్స్ హాస్పిటల్స్ సీతమ్మధారలో ఊపిరితిత్తుల బయాప్సీల కోసం కోన్ బీమ్ సీటీ సదుపాయం అందుబాటులోకి వచ్చినట్లు ప్రకటించారు. ఈ సదుపాయం కలిగిన తొలి ఆస్పత్రిగా ఆంధ్రప్రదేశ్ లో కిమ్స్ హాస్పిటల్స్ నిలిచిందన్నారు. దీని ద్వారా ఊపిరితిత్తుల నోడ్యూల్స్ నిర్ధారణలో మరింత ఖచ్చితత్వం, భద్రత సాధ్యమవుతుందని వైద్యులు తెలిపారు. కిమ్స్ ఆస్పత్రి ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుంటుందని తెలిపారు. ఈ సదస్సులో కిమ్స్ ఐకాన్ ఎండీ డా. సతీష్ కుమార్ పెతకంశెట్టి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. టి. సాయి బలరామకృష్ణ, కిమ్స్ వైజాగ్ రీజినల్ సీఈఓ డా. నాగేష్, మెడికల్ డైరెక్టర్ డా. గోపాలరాజు, డా. రవీంద్రబాబు, అంతర్జాతీయ ఫ్యాకల్టీ డాక్టర్ పిపెటియస్ క్వా (వుడ్‌ల్యాండ్స్ హెల్త్, సింగపూర్), డాక్టర్ చింగ్ కై లిన్ పాల్గొన్నారు.

## చంద్రబాబు జోలికొస్తే సహించేది లేదు

- అంబటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి అవమానం: కర్రి సాయికృష్ణ

విశాఖపట్నం, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన పరుష, అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ తెలిపారు. మునగపాక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు విజయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాయికృష్ణ మాట్లాడుతూ, రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమైనవేనని, అయితే వ్యక్తిగత దూషణలు మరియు అసభ్య పదజాలం ఉపయోగించడం సభ్య సమాజం తలదించుకునేలా చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవిని అవమానించే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థపైనే దాడి చేసినట్టేనని పేర్కొన్నారు. నాయకులు రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలకు దిగడం దురదృష్టకరమని సాయికృష్ణ విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీయటమే కాకుండా పెట్టుబడులు, అభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న సమయంలో ఇలాంటి అనవసర వివాదాలు సృష్టించడం ప్రజలకు నష్టం కలిగిస్తుందని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆరోగ్యకరమైన చర్చలు జరగాలని, విధానాలపై విమర్శలు చేయవచ్చుగానీ వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీయడం సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు. అసభ్య పదజాలంతో రాజకీయ చర్చను దిగజార్చడం వల్ల ప్రజల్లో రాజకీయాలపై విరక్తి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సభ్య సమాజం ఇటువంటి చర్యలను సహించదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశం లో మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు, కార్పోరేషన్ డైరెక్టర్లు భీమరసెట్టి శ్రీనివాసరావు, దొక్కా నాగభూషణం, క్లస్టర్ ఇంచార్జులు శంకర్, దొడ్డి రమేష్, ఉల్లింగల గోవింద్, పెతకం శెట్టి రాజు నాయుడు, ఎంపీఆర్ నాయుడు, మల్ల శేషు, దొడ్డి సాంబశివ, భీసెట్టి నగేష్, ఎదురు రామ అప్పల నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ పునర్వినియోగంపై అవగాహన శిబిరం

ఆనందపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



మండలంలోని ముచ్చర్లలో ఆదివారం విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా శిబిరంలో భాగంగా పొడి, తడి వ్యర్థాలను పారవేసే పద్ధతులను వివరించారు. ప్రమాదకరమైన, బయోడిగ్రేడబుల్ వ్యర్థాల రీసైక్లింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా గ్రామ పరిసరాలను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తొలగించారు. అనంతరం కలరా, మలేరియా, డెంగ్యూ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి దూరంగా ఉండటానికి వ్యర్థాల నిర్వహణ (పొడి, తడి చెత్త) గురించి గ్రామస్తులకు వివరించారు. అందరూ అవగాహన కలిగిఉంటే పరిశుభ్రతను కాపాడుకోవచ్చని ప్రజలకు వివరించారు. ఎన్ఎస్ఎస్ పీవో ఎ. సౌధామిని, పి.దుర్గ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

## సమాజాభివృద్ధిలో పాత్రికేయులది కీలక పాత్ర

ఆనందపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



సమాజాభివృద్ధిలో పాత్రికేయులు కీలక పాత్ర పోషించాలని ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి చెప్పారు. ఆనందపురం మండలం వేములవలసలో ఉన్న ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఆనందపురం ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జంగం జోషి మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సమస్యలను వెలికి తీసి పరిష్కార మార్గాలను చూపాలన్నారు. గ్రామీణ వైద్యుల సేవలను వెలుగులోకి తీసుకువచ్చేది పత్రికలేనని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా పత్రికలు నిలుస్తున్నాయని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డబ్బీర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్ఎంపీ వైద్యులు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి దొంతల చిన్న శ్రీను, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ రెడ్డి విజయ్ లక్ష్మయ్య, కోశాధికారి రౌతు నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందించి గ్రామీణ వైద్యులు సమాజం పట్ల తమకు గల బాధ్యతాలను నెరవేర్చు తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ అడ్వైజర్, కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ కార్యదర్శి కోన ప్రకాష్, జోనల్ కోశాధికారి పచ్చిపులుసు కనకారావు, మండల అధ్యక్ష కార్యదర్శులు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, జె. నాగేశ్వరరావు, పడాల వినోద్ కుమార్, గొట్టుముక్కల రఘు, శ్రీనివాస్, వాసు, పద్మ, సరస్వతి, కేశవ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ ఎరుకొండ అప్పలరాజు, కార్యదర్శి దళాయి శివ, సభ్యులు రెడ్డి విజయ రామయ్య, నరసింహ మూర్తి, ఉప్పాడ నవీన్, వెన్ని అప్పల రాజు, ముడసల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ ఆఫ్ ది ఫ్యూచర్‌ని ప్రకటించిన అపోలో

ఆరిలోవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

బోయే హాస్పిటల్ ఆఫ్ ది ఫ్యూచర్‌ను అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి ప్రకటించారు. అపోలో ఆరోగ్య వ్యవస్థను రూపొందించడానికి బాధ్యత వహిస్తుందని, బాధ్యతాయుతమైన ఏ ఐ, కొలవగల భద్రతా ఫలితాలలో ఎంకరేజ్ చేయబడిందన్నారు. ఈ మేరకు అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ హెల్త్ డైలాగ్ (ఐ హెచ్ డిక్) 2026 శనివారం ముగిసింది. అపోలో యొక్క తదుపరి దశ సాంకేతికతతో కూడిన పరివర్తనను ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు రోజులలో 27 వేల మందికి వ్యక్తిగతంగా, ఆన్‌లైన్‌లో చేరారన్నారు. గ్లోబల్ వాయిస్‌ల థీమ్‌తో ఒక విజన్. ఇందులో హాస్పిటల్ ఆఫ్ ది ఫ్యూచర్ త్వరలో రాబోతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య రంగానికి చెందిన పలువురు జాతీయ అంతర్జాతీయ నిపుణులు, ఆయా రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.